@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
సోమవారం 7 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# సీట్ల పంపకాలపై ఉత్కంఠ



- మున్సిపల్ ఎన్నికల్లో 80:15:5 ఫార్ములా
- టీడీపీ, బీజేపీ, జనసేన నాయకత్వాల్లో తర్జనభర్జన
- ఎక్కువ స్థానాలు కావాలని జనసేన పట్టుబట్టే అవకాశం
- వైఎస్సార్‌సీపీకి అగ్ని పరీక్షే
- చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ల స్థాయిలో తుది నిర్ణయం తీసుకోనున్నారు

**అమరావతి**

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేసి విజయం సాధించిన టీడీపీ-బీజేపీ-జనసేన (కూటమి/ఎన్‌డీఏ) మున్సిపల్ ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్నాయి. అయితే సీట్ల పంపకం మీద ఇరుపార్టీల నేతల్లో చర్చలు సాగుతున్నాయి. టీడీపీలో 80:15:5 (టీడీపీ:జనసేన:బీజేపీ) ఫార్ములా ప్రస్తావన ఉంది. అయితే ఇంకా ఖరారు కాలేదు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ల స్థాయిలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. అయితే ఈ ఎన్నికల్లో జనసేన మరిన్ని సీట్లు (ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి కీలక కార్పొరేషన్లు) కోరుతోంది. బీజేపీ కూడా విశాఖ, రాజమహేంద్రవరం - మిగతా3లో

# కుప్పకూలిన హాస్టల్ భవనం

- ఐదుగురు మృతి- శిథిలాల కింద పలువురు-
- అమిత్ షా గోవా పర్యటన రద్దు
- ఢిల్లీ ఆర్‌కేపురంలోని సత్యనికేతన్ ప్రాంతంలో కూలిన హాస్టల్ భవనం
- సహాయ చర్యల్లో పాల్గొన్న పోలీసులు, ఫైర్ సిబ్బంది, డీడీఎంఏ, ఎన్‌డీఆర్ఎఫ్





# ఐరాస వరల్డ్ మ్యాప్‌లో జమ్మూకశ్మీర్, లద్ధాఖ్

- భారత్ అధికారిక పటాల ప్రకారమే ఉండాలి
- జమ్మూకశ్మీర్, లద్ధాఖ్‌ను భారత అధికారిక పటం ప్రకారమే చూపాలని భారత్ స్పష్టీకరణ
- తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే చిత్రణ తమకు ఆమోదయోగ్యం కాదని వెల్లడి

# స్వచ్ఛ గోదావరి పవిత్ర పుష్కరాలు



- వడివడిగా ఏర్పాట్లు
- వచ్చే ఏడాది ఘనంగా గోదావరి పుష్కరాలు
- 'స్వచ్ఛ గోదావరి-పవిత్ర పుష్కరాలు' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు
- పాత రేవుల మరమ్మతులు, కొత్త రేవుల నిర్మాణం

**అమరావతి**

వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ ప్రతిష్ఠాత్మక వేడుకల కోసం 'స్వచ్ఛ గోదావరి-పవిత్ర పుష్కరాలు' అనే పేరుతో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇందుకోసం ప్రభుత్వం అదనపు నిధులను కూడా కేటాయించింది. పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖల సమన్వయంతో ముందుగా స్నానఘట్టాల (రేవుల) ప్రక్షాళన, కొత్త రేవుల నిర్మాణ పనులను - మిగతా3లో

# పక్కా ప్లాన్‌తో డ్రగ్స్ నివారణ

- డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకారం
- 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యం!
- "2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్ భారత్‌ను ముందుకు నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం
- 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశమే లక్ష్యం : కేంద్ర హోంమంత్రి అమిత్ షా



# పొగాకు రైతులకు భరోసా



- 'నో--బిడ్'లు తగ్గుముఖం.. కొనుగోలుదారుల పోటీతో మెరుగవుతున్న ధరలు
- వేలం కేంద్రాలను నిరంతర పర్యవేక్షణః మంత్రి అచ్చెన్నాయుడు
- రైతులకు మెరుగైన మార్కెట్, గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు
- సెప్టెంబర్ 4 నాటికి 132 వేలం రోజుల్లో 86.59 మిలియన్ కిలోల పొగాకు మార్కెట్

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో 2025--26 ఎఫ్‌సీవీ పొగాకు వేలాల్లో ఇటీవల మార్కెట్ పరిస్థితులు క్రమంగా మెరుగుపడుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు, మార్గదర్శకత్వంతో పొగాకు రైతులకు మెరుగైన మార్కెట్, గిట్టుబాటు - మిగతా3లో



# విద్యార్థుల గొంతు వినండి

- లేదంటే 'ఛత్రోం కీ గూంజ్' తీవ్రమవుతుంది: రాహుల్
- మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థుల నిరసనలపై రాహుల్ గాంధీ స్పందన
- పేపర్ లీకులు, నిలిచిపోయిన నియామకాలపై ప్రభుత్వాన్ని నిలదీత
- ఎంపీఎస్‌సీ విశ్వసనీయతను దెబ్బతీశారంటూ బీజేపీ ప్రభుత్వంపై ఆరోపణ

# ఏపీ పర్యాటకానికి మహర్దశ

- రూ.419 కోట్ల ప్రాజెక్టులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- స్వదేశ్ దర్శన్, ప్రసాద్ పథకాల్లో రూ.419 కోట్ల ప్రాజెక్టులకు కేంద్రం పచ్చజెండా
- అరకు, అరసవల్లి, గన్నవరం, వేదగిరి ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం ఆమోదం
- ప్రాజెక్టుల పనులకు త్వరలో టెండర్లు పిలవనున్న ప్రభుత్వం
- స్వదేశ్ దర్శన్, ప్రసాద్ పథకాల్లో రూ.419 కోట్ల ప్రాజెక్టులకు కేంద్రం పచ్చజెండా



**అమరావతి**

ప్రకృతి సోయగానికి నిలువుటద్దం పట్టే కొండ కోనలు, సహజసిద్ధ జలపాతాలు, నదుల పరవళ్లు, విశాల సముద్ర తీరం, ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలు, వైభవాన్ని చాటే చారిత్రక ప్రదేశాలు, వారసత్వానికి ప్రతీకైన కోటలు ఇలాంటి విభిన్నమైన పర్యాటక ప్రాంతాల సమాహారం ఆంధ్రప్రదేశ్. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల గొప్పతనాన్ని అందరికీ పరిచయం చేసేలా ముందుకు సాగుతోంది కూటమి ప్రభుత్వం. ఈ రంగాన్ని ఆదాయ వనరుగా మార్చుకోవడంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. ఇటీవలి కాలంలో ఈ దిశగా ముమ్మర ప్రయత్నాలు జరుగుతుండటంతో పర్యాటక ప్రాంతాల్లో వసతులు మెరుగవుతున్నాయి. తాజాగా స్వదేశ్ దర్శన్ 2.0, ప్రసాద్ పథకాల కింద మొత్తం రూ.419.30 కోట్లతో అరకు, అరసవల్లి, గన్నవరం, వేదగిరి ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్రం ఆమోదించింది. ఈ ప్రాజెక్టుల పనులకు ప్రభుత్వం త్వరలో టెండర్లు పిలవనుంది. స్వదేశ్ దర్శన్ పథకంలో రూ.152 కోట్లతో ఇప్పటికే అరకు గుహలు, సూర్యలంక బీచ్ అభివృద్ధి - మిగతా3లో



# ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

- అందనంత దూరంలో మీరు
- అందుకే ప్రచారాలు అవసరం
- మోదీపై ఖర్గే విమర్శలు
- ప్రధాని మోదీ 'యాంగ్రీ అంకుల్' వ్యాఖ్యలపై మల్లికార్జున ఖర్గే స్ట్రాంగ్ కౌంటర్

మన వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం



# కుప్పకూలిన హాస్టల్ భవనం

దేశ రాజధానిలో ఘోర విషాదం జరిగింది. దిల్లీ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ సమీపంలోని సత్య నికేతన్‌లో ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఇందులో బాలుర పీజీ వసతి గృహం నిర్వహిస్తున్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఐదుగురు మృతి చెందారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. భవన శిథిలాల కింద పలువురు విదార్థులు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. శిథిలాల కింద ఎంతమంది చిక్కుకున్నారు, ప్రమాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, బేస్‌మెంట్‌తో పాటు ఐదు అంతస్తులు ఉన్న ఈ భవనం సుమారు 50 ఏళ్ల క్రితం నాటిది. ప్రమాదం జరిగిన సమయంలో బేస్‌మెంట్‌లో మరమ్మతు, నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆదివారం మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో ఒక్కసారిగా భవనం కుప్పకూలింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో బేస్‌మెంట్‌లో నీరు చేరి పునాది బలహీనపడటంతోనే భవనం కూలిపోయి ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రమాదానికి కచ్చితమైన కారణం ఇంకా తెలియలేదు. భవనం కూలిన వెంటనే దిల్లీ పోలీసులు, ఎన్‌డీఆర్‌ఎఫ్, దిల్లీ ఫైర్ సర్వీస్, డీడీఎంఏ బృందాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. అగ్నిమాపక వాహనాలు, క్యాట్స్ అంబులెన్సులను రంగంలోకి దించారు.

రెస్క్యూ బృందాలు శిథిలాలను తొలగిస్తూ బాధితుల కోసం గాలింపు చేపట్టాయి. ఇప్పటివరకు 8 మందిని బయటకు తీసినట్లు పోలీసులు తెలిపారు. వారిలో ఒకరు ఆస్పత్రికి తరలించే సమయానికే మృతి చెందగా, మరొకరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురు ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. రెస్క్యూ చర్యల్లో గాయపడిన ఓ సిబ్బందికి చికిత్స అందించి డిశ్చార్జి చేశారు. 40 నుంచి 50 మంది వరకు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని వారు అంచనా వేస్తున్నారు. 40 నుంచి 50 మంది వరకు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని వారు అంచనా వేస్తున్నారు.



### విద్యార్థులతో నిండే ప్రాంతం

సత్య నికేతన్ ప్రాంతంలో ఇరుకైన వీధుల వెంట అనేక పీజీ వసతులు, హోటళ్లు, తినుబండారాల దుకాణాలు ఉన్నాయి. దిల్లీ యూనివర్సిటీకి చెందిన పలు కళాశాలలు సమీపంలోనే ఉండటంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఇక్కడ నివసిస్తుంటారు. స్థానిక దిల్లీ పోలీసు సిబ్బంది రాజేన్ ఛెత్రి తెలిపిన వివరాల ప్రకారం, కూలిపోయిన భవనంలో సుమారు 15 గదులు ఉండేవి. ఒక్కో గదిలో ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థులు ఉండేవారు. కేరళ, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా ఇక్కడ ఉండేవారని తెలిపారు. మోతీలాల్ నెహ్రూ కాలేజ్, ఆత్మారామ్ సనాతన్ ధర్మ కాలేజ్, శ్రీ వెంకటేశ్వర కాలేజీల్లో చదివే విద్యార్థులు ఈ పీజీలో ఉండేవారని, ఒక్కో బెడ్‌కు సుమారు రూ.12 వేల వరకు అద్దె చెల్లించేవారని చెప్పారు.

### ఘటనాస్థలికి సీఎం, ఎల్‌జీ

ప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, లెఫ్టినెంట్ గవర్నర్ తారన్‌జీత్ సింగ్ సంధు, పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్, ఎంపీ బాన్సురీ స్వరాజ్ ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పక్కనే ఉన్న భవనాన్ని ముందు జాగ్రత్తగా ఖాళీ చేయించినట్లు సీఎం రేఖా గుప్తా తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. దిల్లీ సీఎంతో పాటు పోలీస్ కమిషనర్, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ జనరల్‌తో మాట్లాడి పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్య సహాయం అందిస్తున్నారని, వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. అంతేకాకుండా తన గోవా పర్యటనను కూడా రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది.

### భవన యజమాని కోసం గాలింపు

'హాస్టల్ డేజ్' పేరుతో ఈ భవనంలో పీజీ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భవనం యజమాని గురుగ్రామ్‌లో ఉంటున్నట్లు వెల్లడించారు. ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. భవనం యజమాని ఆచూకీ కోసం ఏడు నుంచి ఎనిమిది ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. నిర్మాణ నాణ్యత, భవనం నిర్వహణ, బేస్‌మెంట్‌లో జరుగుతున్న పనులు తదితర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

### స్పందించిన కాంగ్రెస్

ఈ ఘటనపై కాంగ్రెస్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. గాయపడిన వారికి తక్షణమే చికిత్స అందేలా చూడాలని కోరారు. ఈ కష్ట సమయంలో బాధితులకు, వారి కుటుంబాలకు అండగా ఉంటారని హామీ ఇచ్చారు. కళాశాలలు, విశ్వవిద్యాయాల్లో మంచి హాస్టళ్లు లేకపోవడంతో విద్యార్థులు ఇలాంటి పరిస్థితుల్లో నివసించాల్సి వస్తోందని అన్నారు. ప్రతివిద్యార్థి ప్రాణం అమూల్యమైనది, రక్షణ కల్పించాలని ఎక్స్?లో పోస్ట్ చేశారు.

# పక్కా ప్లాన్‌తో డ్రగ్స్ నివారణ

డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకరమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కేంద్రం స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని వెల్లడించారు. గోవా పర్యటనలో భాగంగా ఆ రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్‌తో అమిత్ షా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడిన అమిత్ షా, నక్సలిజాన్ని దేశం నుంచి ఏ విధంగా నిర్మూలించామో, అదే రీతిలో మత్తుపదార్థాల ముప్పును కూడా పూర్తిగా తుడిచిపెడతామని ధీమా వ్యక్తం చేశారు. "2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్ భారత్‌ను ముందుకు నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం. 2014 కంటే ముందు, నార్కోటిక్స్ (మాదక ద్రవ్యాల)పై పోరాటం చాలా వరకు చిన్న చిన్న విభాగాలుగు, ఒంటరిగానే సాగింది. అప్పట్లో ఏజెన్సీలు చిన్న చిన్న నిందితులను పట్టుకోవడంతోనే సరిపెట్టుకునేవి. కానీ మా ప్రభుత్వం ఈ పోరాటాన్ని జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశంగా తీసుకుంది" అని అమిత్ షా అన్నారు. 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారతే మా లక్ష్యం. అందుకే డ్రగ్స్ అక్రమ రవాణా, నిధుల సమీకరణ నుంచి పునరావాసం వరకు మొత్తం మాదక ద్రవ్యాల నెట్?వర్క్?ను నిర్మూలించడానికి కేంద్రం ఒక పక్కా వ్యూహాన్ని అవలంబిస్తోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక మాదక ద్రవ్యాల నిరోధక టాస్క్‌ఫోర్స్‌లను (ఏఎన్‌టీఎఫ్) ఏర్పాటు చేశాం. స్థానిక పోలీసులను జాతీయ వ్యూహంతో అనుసంధానించాం. అంతేకాదు మాదక ద్రవ్యాల నియంత్రణ బ్యూరో కేడర్?ను పునర్వ్యవస్థీకరించి, దాని



సిబ్బందిని, కార్యాచరణ సామర్థ్యాలను పెంచడం ద్వారా బలోపేతం చేశామని అమిత్?షా చెప్పారు. "మా ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిరోధక ప్రచారం చేస్తుంది. అవగాహన, చికిత్స, కౌన్సిలింగ్, పునరావాసం, జీవనోపాధి అవకాశాలను అనుసంధానిస్తాం. అంతేకాదు డ్రగ్స్?కు బానిసలైన వ్యక్తులకు మద్దతు ఇవ్వడానికి 1933 మానస్ హెల్ప్?లైన్?ను ప్రవేశపెట్టాం. ఈ రాజకీయ సంకల్పం, సమన్వయంతో కూడిన చర్యలతో 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారత్?ను సాధించడమే లక్ష్యంగా మోదీ సర్కార్ పనిచేస్తోంది" అని అమిత్? షా స్పష్టం చేశారు.

### మా పాలనలో కశ్మీర్ ప్రశాంతం!

ప్రధాని మోదీ హయాంలో జమ్మూకశ్మీర్ ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందని అమిత్ షా అన్నారు. అందుకే ఇప్పుడు ఆ ప్రాంతం అభివృద్ధి సాధిస్తూ, ప్రగతి పథంలో పయనిస్తోందని అన్నారు. ఆర్టికల్? 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాద భావనలు తగ్గాయని ఆయన అన్నారు. దేశ అంతర్గత భద్రతను మరింత మెరుగుపర్చడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

### నక్సలిజం ఇప్పుడు గతమైపోయింది!

ఐదు దశాబ్దాలుగా దేశాన్ని పీడించిన నక్సలిజం ఇప్పుడు గతంగా మారిపోయిందని అమిత్? షా అన్నారు. "తిరుపతి నుంచి పశుపతినాథ్ వరకు 'రెడ్ (మావోయిస్టు) కారిడార్?' నిర్మించాలని కలలు కన్నవారు, నేడు ఆయుధాలు వీడి ప్రధాన స్రవంతిలో చేరారు. ఈశాన్య రాష్ట్రాలు కూడా ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నాయి. అక్కడ 11వేల మందికి పైగా యువకులు ఆయుధాలు విడిచిపెట్టారు. మేము కన్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాం. మాదక ద్రవ్యాల ముప్పును కూడా అదే పద్ధతిలో ఎదుర్కొంటాం" అని అమిత్ షా స్పష్టం చేశారు.

### పరారీలో ఉన్న నేరస్తులను వెనక్కి రప్పిస్తాం!

2029 మార్చి నాటికి 100 జాతీయ, అంతర్జాతీయ నెట్?వర్క్?లను ధ్వంసం చేయడం, 100 మంది పరారీలో ఉన్న నేరస్తులను దేశానికి తిరిగి తీసుకురావడమే కేంద్రం లక్ష్యమని అమిత్ షా చెప్పారు. మార్చి 2029 నాటికి 100 జాతీయ మరియు అంతర్జాతీయ నెట్‌వర్క్‌లను ధ్వంసం చేయడం మరియు 100 మంది పరారీలో ఉన్న నేరస్తులను దేశానికి తిరిగి తీసుకురావడం కేంద్రం లక్ష్యమని షా చెప్పారు. విదేశాల్లో దాక్కున్న, పరారీలో ఉన్న నేరస్తులను తిరిగి తీసుకురావడం కోసం తమ ప్రభుత్వం మిషన్?-మోడ్ విధానంతో ముందుకు వెళ్తోందని అన్నారు. 2019 జులై నుంచి 2026 జులై మధ్య కాలంతో 36 దేశాల నుంచి 274 మంది మోస్ట్ వాంటెడ్? నేరస్థులను భారతదేశానికి తిరిగి తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు.

# ఐరాస వరల్డ్ మ్యాప్‌లో జమ్మూకశ్మీర్, లద్దాఖ్

వివిధ దేశాలు, ఖండాల విస్తీర్ణాన్ని మరింత కచ్చితంగా తెలిపేలా ఐక్యరాజ్యసమితి ఆమోదించిన ప్రపంచ పటానికి సంబంధించి భారత్ కీలక స్పష్టీకరణ ఇచ్చింది. సరికొత్త ప్రపంచ పటంలో కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్?లను భారత అధికారిక మ్యాప్ ప్రకారమే చూపించాలని స్పష్టం చేసింది. దేశ భూభాగాన్ని తప్పుగా లేదా తప్పుదోవ పట్టించేలా చిత్రీకరిస్తే దాన్ని అంగీకరించబోమని విదేశాంగ శాఖ తేల్చిచెప్పింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'జమ్మూకశ్మీర్, లద్దాఖ్ సహా భారత సార్వభౌమ భూభాగాన్ని దేశ అధికార పటం ప్రకారమే చూపాల్సి ఉంటుంది. భారత భూభాగాన్ని తప్పుగా లేదా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా చిత్రీకరించడం తమకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. భారత సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతపై దేశ వైఖరి స్పష్టమైనది, స్థిరమైనది. ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది కాదు. ఖండాల భూభాగాలను వాటి సాపేక్ష పరిమాణాలకు అనుగుణంగా చూపించే ఈక్వల్-ఏరియా మ్యాప్ ప్రొజెక్షన్లను ప్రోత్సహించాలన్న ప్రాథమిక సూత్రానికే మద్దతు ఇచ్చాం. అంతేకానీ ఏదైనా ఒక నిర్దిష్ట ప్రపంచ పటం, ప్రొజెక్షన్ లేదా దేశాల సరిహద్దుల చిత్రణను ఆమోదించినట్లు కాదు. ఈ తీర్మానం ఏదైనా నిర్దిష్ట ప్రపంచ పటాన్ని అధికారికంగా స్వీకరించడం లేదా దానికి ధ్రువీకరణ ఇవ్వడం లేదు. అంతర్జాతీయ సరిహద్దులు, వివాదాస్పద ప్రాంతాలు, ప్రాంతాల పేర్లు వంటి రాజకీయ కార్టోగ్రఫీ అంశాలను కూడా ఇది పరిష్కరించదు' అని రణధీర్? జైస్వాల్ తెలిపారు.

### పటాల రూపకల్పనపై ప్రపంచవ్యాప్తంగా చర్చ

ప్రపంచ పటాల్లో ఖండాల పరిమాణాలు, ఆకృతులను ఎలా చూపించాలన్న అంశంపై కొంతకాలంగా చర్చ జరుగుతోంది. సంప్రదాయ మర్కేటర్ ప్రొజెక్షన్‌లో భూమధ్యరేఖకు దూరంగా ఉన్న ప్రాంతాలు వాస్తవ పరిమాణం కంటే పెద్దవిగా కనిపిస్తాయన్న విమర్శలు ఉన్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా ఖండాల విస్తీర్ణాలను సాపేక్షంగా ఖచ్చితంగా చూపించే ఈక్వల్-ఏరియా ప్రొజెక్షన్లను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో తాజా యూఎన్ తీర్మానం తీసుకొచ్చారు. ఇది సెప్టెంబర్ 4న ఆమోదం పొందింది. కరెక్ట్? ది మ్యాప్? అనే నినాదంతో ఐరాస సర్వసభ్య సమావేశంలో ఆఫ్రికాలోని టోగో దేశం ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి భారత్?తో సహా 164 దేశాలు మద్దతు తెలిపాయి. అమెరికా ఒక్కటే మాత్రం వ్యతిరేకంగా ఓటు వేసింది. ఎస్టోనియా, జార్జియా, లిథువేనియా, మోల్డోవా, సెర్బియా, ఉక్రెయిన్ ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. అయితే ఈ కొత్త ప్రపంచ పటంలో భారత్?, ఆఫ్రికాలు ప్రస్తుతానికి కంటే పెద్దగా కనిపించనున్నాయి. అమెరికా కొంత చిన్నదిగా కనిపించనుంది. అయితే దేశాల వాస్తవ సరిహద్దుల్లో ఎటువంటి మార్పులు ఉండవు. 16వ శతాబ్దంలో నౌకాయనం



కోసం రూపొందించిన మర్కేట పటాన్ని ఐరాస తీర్మానం కాలం చెల్లినదిగా ప్రకటించింది. ప్రపంచ పటాన్ని మరింత కచ్చితంగా చూపే కొత్త పటాన్ని ప్రామాణికంగా ప్రకటిస్తూ ఐరాస ప్రవేశపెట్టిన తీర్మానం ఉద్దేశాన్ని మేం స్వాగతిస్తున్నాం అని ఐరాసలో భారత ప్రతినిధి రఘు పురీ పేర్కొన్నారు.

తీర్మానంపై ఓటింగ్ సందర్భంగా భారత్ తన వైఖరిని స్పష్టం చేసింది. మరింత కచ్చితమైన, సమతుల్యమైన కార్టోగ్రఫీ విధానాలను ప్రోత్సహించాలన్న తీర్మానం ఉద్దేశాన్ని భారత్ స్వాగతిస్తోందని ఐరాసలోని భారత శాశ్వత మిషన్ ఫస్ట్ సెక్రటరీ రఘు పూరీ తెలిపారు. ప్రపంచ భౌగోళిక స్వరూపాన్ని, వివిధ ప్రాంతాల పరిమాణాలను సమాజాలు ఎలా అర్థం చేసుకుంటాయన్న విషయంలో పటాలకు కీలక పాత్ర ఉందని పేర్కొన్నారు. అందువల్ల ప్రపంచ పటాల్లో భూభాగాల వాస్తవ విస్తీర్ణానికి తగిన ప్రాతినిధ్యం ఉండటం అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ తీర్మానికి మద్దతు ఇవ్వడానికి ఈక్వల్ ఎర్త్ ప్రొజెక్షన్?ను సమర్థించినట్లుగా భావించకూడదని తెలిపారు. తీర్మానాన్ని విస్తృతంగా ఈక్వల్ ఏరియా మ్యాప్? ప్రొజెక్షన్స్? వినియోగించడం, వాటిని పరిగణనలోకి తీసుకోవడాన్ని ప్రోత్సహించేదిగా మాత్రమే అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. నిర్దిష్టంగా ఈక్వల్ ఎర్త్ లేదా మరేదైనా ఒకే పట విధానాన్ని ఆమోదిస్తున్నట్లు భావించరాదని స్పష్టం చేశారు.

## ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

ప్రధాని నరేంద్ర మోదీ 'యాంగ్రీ అంకుల్' వ్యాఖ్యలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. దిల్లీ యూనివర్సిటిలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ విద్య, ఉద్యోగాలు, యువజన సంక్షేమం గురించి మాట్లాడకుండా, దానిని రాజకీయ ప్రచారంగా మార్చేశారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై రాజకీయ ముద్రలు వేస్తున్నారని విమర్శించారు. విమర్శనాత్మక ప్రశ్నలను అణచివేయడానికి, పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి విపక్షాలను కించపరిచే విశేషణాలను వాడడం ఆయనకు అలవాటుగా మారిందని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. "ప్రధాని మోదీ- మీరు నిన్న దిల్లీ యూనివర్సిటీలోని ఎస్?ఆర్?సీసీని సందర్శించారు. దేశ యువత, విద్య, వారి భవిష్యత్తుపై మాట్లాడడానికి అది ఒక మంచి అవకాశం. కానీ మీరు యువత వేసే ప్రశ్నలను ఎదుర్కొనేందుకు బదులుగా, మీ ప్రసంగం కాస్త మరో రాజకీయ ప్రచారంగా మార్చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నలను అణచివేయడానికి, సొంత వైఫల్యాలను దాచడానికి మీరు ప్రతిపక్షాలకు కొత్త విశేషణాలను సృష్టిస్తున్నారు. నారాజ్ ఫూఫా (కోపదారి మేనమామ), దిమాగీ నక్సల్, అర్బన్ నక్సల్, ఖాన్ మార్కెట్ గ్యాంగ్, ఆందోళనజీవి, పరాన్నజీవి ఇలా చాలా విశేషణాలు మారుతూ ఉన్నప్పటికీ, మీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు మాత్రం మారడం లేదు."

### ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

యువత రిపోర్ట్ కార్డులో పెరుగుతున్న నిరుద్యోగం, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ నియామకాలు, పేపర్ లీక్‌లు, ఖరీదైన విద్య, తగ్గిపోతున్న స్కాలర్‌షిప్ అవకాశాలు, విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిపై పెరుగుతున్న ఒత్తిడి లాంటివి ఉన్నాయని ఖర్గే పేర్కొన్నారు. "మోదీ- మీరు అందనంత దూరంలో ఉన్నప్పుడే మీకు ప్రత్యేక పరిచయ కార్యక్రమం అవసరం అవుతుంది. మోదీ తన రిపోర్టు కార్డు చూపించారు. దేశ యువత కూడా తన రిపోర్టు కార్డుతో సిద్ధంగా ఉంది. ఆ రిపోర్టు కార్డులో నిరుద్యోగం, ఏళ్ల తరబడి నిలిచిపోయిన ప్రభుత్వ నియామకాలు, పేపర్ లీక్?లతో ఇబ్బందిపడుతున్న విద్యార్థులు, రోజురోజుకూ ఖరీదు అవుతున్న విద్య, తగ్గిపోతున్న స్కాలర్‌షిప్ అవకాశాలు, యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిపై పెరుగుతున్న ఒత్తిడి మొదలైనవి ఉన్నాయి. అందుకే విద్యార్థుల గొంతుక వినండి. సమస్యను పక్కదారి పట్టించడం వల్ల అవి పరిష్కారం కావు" అని ఖర్గే ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### యాంగ్రీ అంకుల్స్

శనివారం ప్రధాని మోదీ శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ శతాబ్ది ఉత్సవాలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాలను విమర్శించేవారిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని వ్యతిరేకించేవారిని 'యాంగ్రీ అంకుల్స్' అని అభివర్ణించారు. మోదీ ఎస్‌ఆర్‌సీసీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "ఈ క్యాంపస్ వెలుపల, మీకు ఒక కొత్త ప్రపంచం కనిపిస్తుంది. మీరు రెండు రకాల వ్యక్తులను కలుస్తారు. మొదటి రకం వారు సమాజం శక్తిని దేశ శక్తిగా మార్చే వ్యక్తులు. ఇక రెండో రకం వాళ్లు ఏ పని ప్రారంభమైనా యాంగ్రీ అంకుల్‌లాగా మారిపోతారు. ప్రతి పనిని వ్యతిరేకించడమే వారి పని. వారికి ఒకే ఒక డైలాగు తెలుసు- 'దీని అవసరం ఏముంది'. మేము ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహాన్ని (స్టాట్యూ ఆఫ్ యూనిటీ) నిర్మిస్తున్నప్పుడు, కొందరు ఫూఫాలు (అసంతృప్తితో ఉండే బంధువులు) దీని అవసరం ఏముందని అన్నారు. మేము హైస్పీడ్ రైళ్లు, యూపీఐ ప్రారంభించినప్పుడు కూడా అలానే అన్నారు. కానీ వారందరికీ భారతదేశం తగిన సమాధానం ఇచ్చింది. దేశానికి అవసరమైన పనిని చేయడానికి భారతదేశాన్ని ఎవరూ అపలేరు" అన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీపై ఖర్గే విమర్శలు గుప్పించారు.

## విద్యార్థుల గొంతు వినండి



మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థుల సమస్యలకు కారణం కేవలం ఒక పరీక్ష లేదా నియామక ప్రక్రియ కాదని, మొత్తం వ్యవస్థపై వారికి నమ్మకం దెబ్బతినడమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల గొంతు విని వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే 'ఛత్రోం కీ గూంజ్' (విద్యార్థుల ప్రతిధ్వని) మరింత బిగ్గరగా వినిపిస్తుందని హెచ్చరించారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఆదివారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

మహారాష్ట్రలో విద్యార్థులు శాంతియుతంగా నిరసనలు చేపడుతున్నారని రాహుల్ గాంధీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. పరీక్షలు, ఉద్యోగ నియామకాల్లో ఎదురవుతున్న సమస్యలతో వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇది ఒక్క అంశానికి పరిమితమైన సమస్య కాదని, విద్యా వ్యవస్థ, నియామక ప్రక్రియ, ప్రభుత్వ సంస్థలపై విద్యార్థుల్లో నమ్మకం సన్నగిల్లిందని పేర్కొన్నారు. బీజేపీ పాలనలో విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని రాహుల్ ఆరోపించారు. పేపర్ లీకులు, నియామకాలు నిలిచిపోవడం వంటి అంశాలు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. అదేవిధంగా విద్యా ఖర్చులు భరించలేని స్థాయికి చేరాయని, హాస్టళ్లలో సరైన సౌకర్యాలు లేవని విమర్శించారు. హాస్టళ్లలో అమానవీయ పరిస్థితులు, నాణ్యత లేని ఆహారం వంటి సమస్యలను కూడా ఆయన ప్రస్తావించారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ)లోనూ మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

"మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారు. దీనికి కారణం కేవలం ఒక పరీక్ష లేదా నియామకం కాదు. మొత్తం వ్యవస్థపై పూర్తిగా దెబ్బతిన్న విశ్వాసమే. కేంద్ర ప్రభుత్వం అయినా, రాష్ట్ర ప్రభుత్వం అయినా, ప్రతి విద్యార్థి బీజేపీ పాలన వల్ల బాధపడుతున్నారు. పేపర్ లీకులు, నిలిచిపోయిన నియామకాలు, భరించలేని విద్యా ఖర్చు, హాస్టళ్లలో అమానవీయ పరిస్థితులు, విషంలాంటి ఆహారం, డీబీటీలో మోసాలు. ఇప్పుడు ఎంపీఎస్‌సీ వంటి రాజ్యాంగబద్ధమైన సంస్థను తమ ఆధీనంలోకి తీసుకుని, దాని విశ్వసనీయతను నాశనం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం వారు చేస్తున్న ప్రతి డిమాండ్ సమర్థనీయమైనదే. ప్రభుత్వం వారి గొంతు విని తక్షణ చర్యలు తీసుకోవాలి. లేకపోతే న్యాయం జరిగే వరకు విద్యార్థుల ఈ ప్రతిధ్వని మరింత బిగ్గరగా వినిపిస్తూనే ఉంటుంది"

### ఎంపీఎస్‌సీపై తీవ్ర వ్యాఖ్యలు

మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంపీఎస్‌సీ) వంటి రాజ్యాంగబద్ధమైన సంస్థ విషయంలోనూ రాహుల్ గాంధీ బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఎంపీఎస్‌సీని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకుని, దాని విశ్వసనీయతను నాశనం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎంపీఎస్‌సీ నిర్వహించే పరీక్షలను ఆశ్రయించే అభ్యర్థులకు ఆ సంస్థపై నమ్మకం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు కోసం చేస్తున్న ప్రతి డిమాండ్ సమర్థనీయమైనదేనని ఆయన అన్నారు. విద్యార్థుల ఆందోళనలను ప్రభుత్వం అణచివేయడం లేదా నిర్లక్ష్యం చేయడం కాకుండా, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మహారాష్ట్రలో ప్రస్తుతం ఉన్న నియామక పరీక్షల విధానంపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేపట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. పరీక్షా విధానాన్ని మరింత పారదర్శకంగా, సురక్షితంగా, విశ్వసనీయంగా మార్చేందుకు అవసరమైన చర్యలను ఈ కమిటీ సూచించనుంది. ప్రశ్నపత్రాల తయారీ, వాటి పరిశీలన, ప్రశ్నపత్రాల గోప్యత, సురక్షిత నిర్వహణ వంటి అంశాలను కమిటీ పరిశీలించనుంది. అలాగే పరీక్షా కేంద్రాల నిర్వహణ, భద్రత, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, అవకతవకల నివారణ వంటి అంశాలపైనా దృష్టి పెట్టనుంది.

### ఫిర్యాదుల పరిష్కారంపైనా దృష్టి

పరీక్షల నిర్వహణలో వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయం ఎలా ఉండాలి? అభ్యర్థుల ఫిర్యాదులను వేగంగా ఎలా పరిష్కరించాలి? పరీక్ష రాసే అభ్యర్థులకు మెరుగైన అనుభవం కల్పించేందుకు ఎలాంటి మార్పులు చేయాలి? అనే అంశాలను కూడా కమిటీ పరిశీలించనుంది. మహారాష్ట్రలో గిరిజన విద్యార్థులు, ఉద్యోగార్థులు పలు సమస్యలపై ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా హాస్టల్ పరిస్థితులు, విద్యార్థుల భద్రత, పరీక్ష పత్రాల లీకేజీలు వంటి అంశాలపై నిరసనలు జరిగాయి. విద్యార్థులు, ఉద్యోగార్థుల కీలక డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించి, పరీక్షల సంస్కరణల కోసం కమిటీని ఏర్పాటు చేసింది.

# మీడియామిత్రులకుఅండగా ఉంటూ పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తాం

**కోరుకొండ సెప్టెంబర్ 6 (మీ వార్త ప్రతినిధి)**మీడియా మిత్రులకు అండగా ఉంటామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. ఆదివారం రాజమండ్రి పోలీస్ కన్వెన్షన్ హాల్లో జెడిఆర్ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో (జర్నలిస్ట్ డెమోక్రటిక్ రైట్స్ ఫోరం ) జెడిఆర్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మేడా శ్రీనివాస్ అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్,జెడిఆర్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి , రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ టీకే విశ్వేశ్వరరెడ్డి, నగర అధ్యక్షులు బాలేపల్లి మురళి లు పాల్గొని మాట్లాడుతూ..మీడియా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం కార్యక్రమాలు ప్రజలకు చేరాలంటే మీడియా మిత్రుల సహకారం తప్పనిసరి అని అన్నారు. మీడియా హక్కులు కాపాడడానికి సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అలాగేమాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ మాట్లాడుతూ.. సమాజంలో అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేయాలంటే జర్నలిస్టులు గొంతు ఎత్తి సమస్యలపై పోరాటం చేయడం వల్లే సాధ్యం అవుతుందని, వాస్తవాలను జర్నలిస్టులు బయట పెట్టడం వల్ల సమాజంలో మార్పు తీసుకువస్తున్నారని కొనియాడారు. జర్నలిస్టు లేకపోతే సమాజంలో అస్తవ్యస్తంగా తయారవుతుందని అన్నారు. బెటర్ సొసైటీ నెలకొనాలంటే మీడియా రంగం పాత్ర ప్రముఖమని పేర్కొన్నారు. తను ఎంపీగా రాజమండ్రిలో చేసిన పనులు వల్లే సుందర నగరంగా తీర్చిదిదడం జరిగిందని అన్నారు. జెడిఆర్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి , రాష్ట్రీయ ప్రజా





కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ..జర్నలిస్టులకు భరోసా కల్పించేందుకు జీడిఆర్ఎఫ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో జెడిఆర్ఎఫ్ బోలోపేతానికి జిల్లా గౌరవ అధ్యక్షులు మారంపూడి సోమరాజు, దివంగత జెడిఆర్ఎఫ్ కార్యదర్శి విలేకరి కుడెల్లి రత్న కిషోర్ కృషి చేశారని అన్నారు. రత్న కిషోర్ మృతి, తీరని లోటు అని అన్నారు. జెడిఆర్ఎఫ్ జాతీయ అధ్యక్షులు పూల తోట కృష్ణ సారధ్యం లో జర్నలిస్టుల సమస్యలపై జాతీయస్థాయిలో ఉద్యమాలు చేస్తున్నట్లు తెలిపారు. జిడిఆర్ఎఫ్ విలేకరులకు అండగా ఉంటుందని ఏ సమస్య వచ్చినా , కష్టం వచ్చినా విలేకరుల పక్షాన ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పెద్దగా సంపాదన లేకపోయినప్పటికీ గౌరవప్రదమైన వృత్తిగా భావించి విలేకరుల వృత్తిలో కొనసాగుతున్నారని అన్నారు. అక్రమాలు అన్యాయాలపై వార్తలు రాసి విలేకరులపై రాజకీయ నాయకులు , పోలీసులు అక్రమ కేసులు పెట్టి దాడులకుపాల్పడుతున్నారనిఆరోపించారు. విలేకరులపై అక్రమ కేసులు పెట్టిన, దాడులు జరిపిన జెడిఆర్ఎఫ్ విలేకరులకు అండగా నిలుస్తుందని హామీఇచ్చారు. ఈసందర్భంగా జె డి ఆర్ ఎఫ్ ఆధ్వర్యంలో పత్రిక రంగంలో కొనసాగుతున్న రాఘవరావు, లింకన్ , వరద నాగేశ్వరరావు, రాజగోపాల్ , తలుపుల రావు, కృపానందం, మారంపూడి సోమరాజు, తదితర సీనియర్ జర్నలిస్టులకు ఘనంగా సన్మానం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ టీకే విశ్వేశ్వరరెడ్డి, నగర అధ్యక్షులు బాలేపల్లి మురళి,జర్నలిస్ట్స్ డెమోక్రటిక్ రైట్స్ ఫోరం గౌరవ అధ్యక్షులు మారంపూడి సోమరాజు, జిల్లా అధ్యక్షులు గాదె గిరీష్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి సూర్య రాఘవేంద్ర, కోశాధికారి పిచ్చుక మహేష్, ఉపాధ్యక్షులు గొర్రెల రాజు, ఎస్.కె మదీనా భాష, కార్యదర్శి ఉమ్మెత్తల శ్రీనివాస్, ఉప కార్యదర్శి లు కారాసు శివరామకృష్ణ, రెడ్డి సత్య సుబ్రహ్మణ్యం, ఎగ్జిక్యూటివ్ నెంబర్లు కోడి తాతారావు, యండమూరి శ్రీనివాస్, యనగల వెంకటేష్, చల్ల విజయ్ (బాలు), మహమ్మద్ నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛ గోదావరి-పవిత్ర పుష్కరాలు'

-ముదటిపేజీ తరువాయి
చేపట్టనున్నారు.
ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ప్రవహించే అఖండ గోదావరి, వశిష్ఠ, గౌతమి నదులకు కుడి, ఎడమ వైపున పుష్కర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అక్కడ ఉన్న 238 పాత రేవులకు అవసరమైన మరమ్మతులు చేయనున్నారు. వీటితో పాటు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కొత్తగా మరో 16 రేవులను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పనులన్నింటి కోసం రూ. 210.05 కోట్ల అంచనాతో అధికారులు టెండర్లు పిలిచారు.

**తాగునీటి సదుపాయాలు**

పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు మెరుగుపరుస్తున్నారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, పోలవరం జిల్లాల పరిధిలో రూ.90 కోట్లతో 7 నియోజకవర్గాల్లో మొత్తం 111 రోడ్లను నిర్మించనున్నారు. అలాగే, రేవుల వద్ద భక్తుల కోసం రూ.10 కోట్లతో తాగునీటి సదుపాయం కల్పిస్తారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో 30కి పైగా సిమెంటు, తారురోడ్ల నిర్మాణ పనులు కూడా చేపట్టనున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల గుండా వశిష్ఠ గోదావరి ప్రవహిస్తోంది. ఇక్కడ తొలి దశలోనే రూ. 30 కోట్లకు పైగా ఖర్చు చేసి 34 రేవుల పనులను పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం 20కి పైగా గ్రామాల పరిధిలోని స్నానాల రేవులు వరద మేటలతో నిండిపోయాయి. పెదమల్లం లాంటి ప్రాంతాల్లో అయితే రేవులు పూర్తిగా పూడిపోయాయి. ప్రధానమైన నరసాపురం, దొడ్డిపట్ల, సిద్ధాంతం, కోడేరు రేవుల



వద్ద మరుగుదొడ్ల సౌకర్యాలు లేవు. ఈ సమస్యలన్నింటినీ పుష్కరాల నాటికి పరిష్కరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**నవంబర్‌లో పనులు ప్రారంభం**

పుష్కరాల్లో స్నానాల రేవుల నిర్మాణమే కీలకం కాబట్టి ఈ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నిర్మాణాలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ మరో వారం రోజుల్లో ముగియనుందని ఇరిగేషన్ హెడ్‌వర్క్స్ జేఈలు సుధాకర్, పవన్‌కుమార్ తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే నవంబర్ నెలలో పనులను ప్రారంభిస్తామని వారు వెల్లడించారు.

## రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు నరకం

# కనీస వసతులు కరవు

రైల్వే రంగంలో ఎంతో సాంకేతికత పెరిగింది. రైళ్లు, స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో ప్రయాణికులకు మాత్రం కష్టాలు తీరడం లేదు. రాయదుర్గం, కల్యాణదుర్గం గ్రామీణం, గుత్తి, తాడిపత్రి, గుంతకల్లు తదితర రైల్వే స్టేషన్లలో కనీస మౌలిక సదుపాయాలు లేవు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్టేషన్ల అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు నరకం అనుభవిస్తున్నారు.

**తాగునీరు, మరుగుదొడ్లు కరవు**

చాలా స్టేషన్లలో ప్రయాణికులు కూర్చునేందుకు కనీసం బెంచీలు లేవు. మరుగుదొడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. ఉన్న మరుగుదొడ్లను శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వెదజల్లుతున్నాయి. కొన్నిచోట్ల మరుగుదొడ్లకు తాళాలు వేశారు. అధికారులను అడిగి తాళాలు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కొత్త మరుగుదొడ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కాలేదు. పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు బహిరంగంగా మూత్ర విసర్జన చేస్తున్నారు. తాగునీటి కోసం పైపులు వేసినా వాటికి కుళాయిలు బిగించలేదు. కొన్నిచోట్ల ఉప్పు నీరు వస్తోంది. ప్లాట్‌ఫారాలపై నిర్మించిన నీటి తొట్టెలు ధ్వంసమైనా మరమ్మతులు చేయడం లేదు. కనీసం అవసరమైన దుకాణాలు కూడా అందుబాటులో లేవు.

**ప్లాట్‌ఫారాలపై అగచాట్లు**

చాలా స్టేషన్లలో ప్లాట్‌ఫారాలపై ప్రయాణికులు తలదాచుకునేందుకు కనీసం షెల్టర్లు లేవు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ రైళ్ల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. మరోవైపు ప్లాట్‌ఫారాల విస్తరణ, నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. ప్రయాణికులు ఒక ప్లాట్‌ఫారం నుంచి మరో ప్లాట్‌ఫారానికి వెళ్లేందుకు ఫుట్



ఓవర్ బ్రిడ్జిలు లేవు. కొన్నిచోట్ల పై వంతెనలు నిర్మించినా అవి ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో ప్రయాణికులు ప్రాణాలకు తెగించి పట్టాలు దాటుతున్నారు. రైల్వే స్టేషన్లలో వృద్ధులు, దివ్యాంగులకు అవస్థలు తప్పడం లేదు. దివ్యాంగుల కోసం ర్యాంపులు నిర్మించినా, వారికి అవసరమైన వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచలేదు. పై అంతస్తులకు లేదా వేరే ప్లాట్‌ఫారం మారేందుకు లిఫ్టుల సౌకర్యం లేదు. దీంతో వృద్ధులు, గర్భిణులు, దివ్యాంగులు ఎత్తైన మెట్లు ఎక్కలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు.

**శివారు స్టేషన్లు**

కొన్ని రైల్వే స్టేషన్లు పట్టణ శివారులో ఉన్నాయి. దీంతో ప్రయాణికులు స్టేషన్‌కు చేరుకోవడం చాలా కష్టంగా మా

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన కాళీపట్నం రెవిన్యూ ప్రజలు



**మొగల్తూరు:సెప్టెంబర్ 6 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** కాళీపట్నం జమీందారీ భూముల రిజిస్ట్రేషన్ సమస్యపై ముఖ్యమంత్రి ప్రకటనకు కాళీపట్నం నాయకులు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు, గ్రామంలో తెలుగుదేశం నాయకులు జోగి పండు, అధ్యక్షతన ముఖ్యమంత్రికి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయుటకు సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మొగల్తూరు పిఎసిఎస్ మాజీ ప్రెసిడెంట్ మోటుపల్లి రాంబస్కరరావు, నడింపల్లి రామకృష్ణంరాజు, సరిపల్లి సుబ్బరాజు, కాళీపట్నం ఈస్ట్ మాజీ సర్పంచ్ మారు బోయిన అప్పారావు, నేతల నరసింహులు, బాలం దాసు, తణుకుల మురళి, తణుకుల శ్రీను, జొన్నల పెద్ది రాజు, ముచ్చర్ల శ్రీను, ఇంటి రఘురాం చంద్రప్రసాద్, తిరుమల రాంబాబు, పులపర్తి సూర్యనారాయణ (ఏసులు), కొప్పాడి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ చింతా అనురాధ కు మత్స్యకారుల కృతజ్ఞతలు



**అల్లవరం, సెప్టెంబర్ 6 ( మీ వార్త ప్రతినిధి ):** మండల పరిధిలోని ఓడలరేవు గ్రామానికి చెందిన మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లి అనూహ్య పరిస్థితుల్లో ఆచూకీ గల్లంతై, ఇటీవల క్షేమంగా తిరిగి వచ్చిన నేపథ్యంలో ఆ తీవ్ర ఆందోళనకర సమయంలో వారి కుటుంబాలకు అండగా నిలిచి భరోసా కల్పించిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి చింతా అనురాధ ను ఆదివారం మత్స్యకారులు మొగళ్లమూరులో ఆమె స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మత్స్యకారుల ఆచూకీ గల్లంతైన విషయం తెలియగానే వెంటనే స్పందించిన చింతా అనురాధ ఓడలరేవు గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి ధైర్యం కల్పించడంతో పాటు నిత్యావసర సరుకులను అందించి అండగా నిలిచారు. ఆమె చూపిన మానవతా దృక్పథాన్ని చూసి పలువురు దాతలు, నాయకులు కూడా ముందుకు వచ్చి బాధిత కుటుంబాలకు సహాయం అందించారని మత్స్యకారులు తెలిపారు. ప్రస్తుతం తాము సురక్షితంగా తిరిగి వచ్చినప్పటికీ, వేటకు వెళ్లిన బోటు మాత్రం తాము ఆచూకీ లభించిన ప్రాంతంలోనే ఉండిపోయిందని మత్స్యకారులు తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బోటు తిరిగి వచ్చేలా కృషి చేయాలని ఆమె కు విజ్ఞప్తి చేశారు.మత్స్యకారుల విజ్ఞప్తిపై స్పందించిన చింతా అనురాధ ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బోటు తిరిగి వచ్చేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొనుకు గౌతమి బర్రె సీతారత్నం , మల్లాడి రాధకృష్ణ , కొనుకు బాబూరావు , బొంతు సత్యనారాయణ , కోపనాతి శంకర్, సాపే కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సీట్ల పంపకాలపై ఉత్కంఠ

-ముదటిపేజీ తరువాయి

మేయర్ సీట్లు కోరుతోంది. వైఎస్సార్‌సీపీ ఒక్కో సీటుపై పోరాడనున్నట్టు సిద్ధమవుతోంది. అయితే ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి అగ్ని పరీక్షగా మారనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల (మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు) ఎన్నికలకు సర్కార్ కీలక ముందడుగు వేసింది. శనివారం (సెప్టెంబర్ 5, 2026) ప్రభుత్వం కొత్త స్టాట్యూటరీ రూల్స్, జీవోలు జారీ చేసిన విషయం తెలిసిందే. మున్సిపల్ సవరణ చట్టం--2026 (ఆగస్టు 28 నుంచి అమలు) ప్రకారం మేయర్లు, ఛైర్‌పర్సన్‌లను ఇక ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలి. గతంలో కౌన్సిలర్లు ఎన్నుకునే విధానం మారింది. ప్రస్తుతం పూర్తి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాలేదు. అయితే సన్నాహాలు వేగంగా సాగుతున్నాయి. అక్టోబర్‌లో ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ వచ్చి, అక్టోబర్‌లో పోలింగ్ జరగే అవకాశం ఉంది. కొన్ని నివేదికల్లో డిసెంబర్‌లోగా ప్రక్రియ పూర్తి చేయాలని కూడా ప్రస్తావన ఉంది.

**ప్రస్తుత షెడ్యూల్ వివరాలు:**

సెప్టెంబర్ 8 నుంచి 21 వరకు 59 యూఎల్‌బీల్లో (విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ సహా 58 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలు) ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు కోసం 14 రోజుల ప్రక్రియ.
సెప్టెంబర్ 8--12: ఇంటింటి సర్వే.
సెప్టెంబర్ 21: వర్గాల వారీగా తుది ఓటర్ల జాబితా ప్రచురణ.
41 యూఎల్‌బీల్లో (హైకోర్టు ఆదేశాల తర్వాత డీలిమిటేషన్) ఓటర్ల జాబితాలు ఒక వారంలోగా ప్రచురణకు సిద్ధం.
23 యూఎల్‌బీల్లో కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.
మొత్తం 123 యూఎల్‌బీల్లో దాదాపు 100 సంస్థలకు ఎన్నికలు జరగనున్నాయి (87 సంస్థల పదవీకాలం మార్చి 2026లో ముగిసింది).
నిబంధనలు
మేయర్/ఛైర్‌పర్సన్: ప్రత్యక్ష ఎన్నిక. ఐదేళ్ల పదవీకాలం. వార్డు సభ్యుడిగా కూడా పరిగణిస్తారు.
డిప్యూటీ మేయర్/వైస్ ఛైర్‌పర్సన్ : ఒకరు మాత్రమే (గతంలో ఇద్దరు). పరోక్ష ఎన్నిక.
నామినేషన్ డిపాజిట్: జనరల్ అభ్యర్థులకు రూ. 5,000, ఎస్సీ/ఎస్టీ/బీసీలకు రూ. 2,500.
గరిష్ఠం నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చు.
నోటరైజ్డ్ అఫిడవిట్ (క్రిమినల్ రికార్డు, ఆస్తులు, బాధ్యతలు, విద్యా అర్హతలు) తప్పనిసరి.

# కొద్ది నెలల్లోనే పరిష్కారం.. కొల్లేరు రైతులకు ఎంపీ భరోసా

ఏలూరులో ఎంపీ ని కలిసిన కొల్లేరు రైతులు.

పర్యావరణ పరిరక్షణ, రైతుల జీవనోపాధి రెండూ ముఖ్యమేనన్న ఎంపీ.

సుప్రీం కోర్టులో రైతులకు అనుకూలంగా తీర్పు వస్తుందని ఎంపీ విశ్వాసం.

ఎంపీకి కొల్లేరు రైతుల ధన్యవాదాలు.

ఎంపీ కార్యాలయంలో ప్రజా దర్బార్.





**ఏలూరు, సెప్టెంబర్ 06:** కొల్లేరు గ్రామాలకు చెందిన పలువురు రైతులు ఆదివారం ఉదయం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను ఆయన కార్యాలయంలో కలిశారు. కొల్లేరు భూముల సమస్యపై రైతుల తరపున పోరాడుతున్న ఎంపీకి రైతులు ధన్యవాదాలు తెలియచేశారు. 20,000 ఎకరాలకు పైగానే ఉన్న జిరాయితీ, సొసైటీ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎంపీ వారికి హామీ ఇచ్చారు. వీటిలో ఎక్కువగా భాగం బీసీ, ఎస్సీ కులాల కు చెందిన వారే ఉన్నారన్న ఎంపీ, ఈ రైతులకు అన్యాయం జరగకుండా చూసేందుకే సుప్రీంకోర్టు సాధికార కమిటీ (జజుజ) తో కూడా తాను అనేకసార్లు మాట్లాడిన విషయాన్ని ఎంపీ రైతులకు గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణకు భంగం కలగకుండా, అదే సమయంలో లక్షలాది రైతుల, స్థానిక ప్రజల న్యాయసమ్మత హక్కులు, జీవనోపాధి కాపాడేలా కాంటూరు కుదింపు అంశం పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. సుప్రీం కోర్టులో కూడా రైతులకు అనుకూలంగా తీర్పు వస్తుందని ఎంపీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొల్లేటికోటకు చెందిన భలే యేసురాజు నేతృత్వంలో రైతులు ఎంపీని ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలు, కార్యకర్తల నుంచి వినతిపత్రాలు స్వీకరించిన ఎంపీ, ప్రతి వినతిని సావధానంగా విని సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కూటమి పాలన పై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు

గంధం పల్లంరాజు

గొల్లపల్లి అమూల్య



**సఖినేటిపల్లి సెప్టెంబర్ 06( మీ వార్త విలేఖరి రవి).**
రాజోలు నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి విచ్చేసిన జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గంధం పల్లం రాజు,శ్రీమతి గొల్లపల్లి అమూల్య గారితో కలిసి నియోజకవర్గంలో పర్యటించారు. ఈ క్రమంలో సఖినేటిపల్లి లంక గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండా కిషోర్ గారి ఇంటి వద్ద చిట్ చాట్ గా టీ తాగుతూ కూటమి శ్రేణులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా కూటమి పరిపాలనపై ప్రజలు ఎలాంటి భావన వ్యక్తం చేస్తున్నారని సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా నేతల ఇరువురు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి రాక్షస పాలన అంతం చేసి ప్రజలు ఏర్పాటు చేసుకున్న ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కూటమి శ్రేణులు విజయ బావుటా ఎగరవేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నిర్ణయించిన "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి సంక్షేమం" పేరుతో నిర్వహిస్తున్న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తూ జిల్లాలో రెండవ స్థానంలో నిలవడానికి కష్టపడిన కార్యకర్తలు అందరికీ అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పప్పుల శివప్రసాద్ గారి ఆధ్వర్యంలో నాయకులు పులగం రమేష్, పప్పుల రమేష్, రేపూరి యేసు నరసింహరాజ, పడాల శంకరం, పడాల నాగబాబు, రేపూరి వాసు, పడాల రమేష్, బొక్కా సూర్యనారాయణ, మార్గని ఏడుకొండలు, పడాల రాంబాబు, చింతా పండు, నిమ్మన సూర్యనారాయణ, ముచ్చర్ల వెంకటేష్, గొల్ల జస్పాల్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# అనకాపల్లిలో 385 బాల్య వివాహాలకు అడ్డుకట్ట.!

బాల్య వివాహాలపై పోరుకు ప్రపంచ గుర్తింపు..

నవంబరు 27ను అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటించిన ఐరాస..

నిర్ణయాన్ని స్వాగతించిన ఎస్ ఇ డి సంస్థ..

గ్రామాలు, పాఠశాలల్లో విస్తృతంగా అవగాహన..







**నక్కపల్లి , సెప్టెంబర్ 6 : ( మీ వార్త ప్రతినిధి ) :** బాల్య, ప్రారంభ, బలవంతపు వివాహాల నిర్మూలనకు ఏటా నవంబరు 27ను అంతర్జాతీయ దినోత్సవంగా పాటించాలని ఐక్యరాజ్యసమితి తీసుకున్న నిర్ణయం బాలల హక్కుల పరిరక్షణ ఉద్యమానికి చారిత్రక విజయమని ఎస్ఈఈడి (సొసైటీ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్) పేర్కొంది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) భాగస్వామ్య సంస్థగా అనకాపల్లి జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ఎస్ఈఈడి విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తోంది.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఈఈడి డైరెక్టర్ వి.సన్యాసిరాజు మాట్లాడుతూ భారత్ నుంచి మొదలైన స్వరం ప్రపంచ సంకల్పంగా మారడం గర్వకారణమన్నారు. 2024 నవంబరు 27న కేంద్ర ప్రభుత్వం జేఆర్సి భాగస్వామ్య సంస్థలతో కలిసి 'బాల వివాహ్ ముక్త్ భారత్' ప్రచారాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఇప్పుడు అదే తేదీకి అంతర్జాతీయ గుర్తింపు రావడం ఉద్యమానికి మరింత బలాన్నిస్తుందన్నారు.

**385 వివాహాలను అడ్డుకున్నాం ..**
అనకాపల్లి జిల్లాలో చట్టపరమైన జోక్యంతో ఇప్పటివరకు 385 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు ఎస్ఈఈడి తెలిపింది. పాఠశాలలు, పంచాయతీలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు బాల్య వివాహాల ముప్పు ఉన్న పేద కుటుంబాలను ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానిస్తున్నట్లు పేర్కొంది. మధ్యలో చదువు మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేస్తున్నామని వివరించింది.

**67 దేశాల మద్దతుతో తీర్మానం ..**
జేఆర్సి వ్యవస్థాపకుడు భువన్ రిభు బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక అంతర్జాతీయ దినోత్సవం అవసరమని ప్రపంచ వేదికలపై ఉద్యమించారు. భారత్‌తో సహా 67 దేశాల మద్దతుతో సియెర్రా లియోన్ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానం సెప్టెంబరు 4న ఆమోదం పొందినట్లు సంస్థ వెల్లడించింది.దేశవ్యాప్తంగా జేఆర్సి భాగస్వామ్య సంస్థలు ప్రభుత్వ శాఖలు, పోలీసులు, పంచాయతీలు, పాఠశాలలు, ప్రజాప్రతినిధులతో కలిసి బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపింది. 2030 నాటికి బాల్య వివాహాలను నిర్మూలించాలన్న సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్ఈఈడి పిలుపునిచ్చింది.

## బడుగువానిలంకకు రూ 50 లక్షల పుష్కరాల నిధులు

పక్కా సిమెంట్ రోడ్లు నిర్మాణం



**ఆలమూరు, సెప్టెంబర్ 6(మీ వార్త ప్రతినిధి )** వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాలకు సంబంధించి కొత్తపేట నియోజవర్గం ఆలమూరు మండలం బడుగువానలంక గ్రామానికి రూ.50 లక్షల మంజూరు అయ్యాయి. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈ పుష్కర ఘాట్ విశిష్టతను ఉన్నతాధికారులకు వివరించి ఈ నిధులను మంజూరు చేయించారు.త్వరలో పనులు ప్రారంభించనున్నారు. బడుగువానిలంక గయాలు నుంచి పుష్కర ఘాటు రోడ్డు వరకు మధ్యలో ఉన్న గ్రావిల్ రోడ్డు సుమారు 230 మీటర్లను సిమెంట్ రోడ్డు వేస్తారు. అలాగే ఇక్కడే పాయ ఉన్నందున లోతట్టు ఉండటంతో వరదల సమయంలో నీరు నిలిచిపోతుంది.అందుకునే ఆ ప్రదేశంలో తూరలు వేసి మినీ కల్వర్టు నిర్మిస్తారు.ఈ సిమెంట్ రోడ్డుతో పాటు పుష్కర ఘాటు వద్ద మరో 100 మీటర్లు పొడవునా సిమెంట్ రోడ్డును పొడిగించడానికి ఈ నిధులను వినియోగిస్తారు. 2015 గోదారి పుష్కరాలకు ఇక్కడ రోజూ వేలాది మంది భక్తులు పుష్కర స్నానాలు చేశారు. రాజమహేంద్రవరం అఖండ గోదావరికి అత్యంత సమీపంలో ఈ పుష్కర ఘాట్ ఉంటుంది.చెముడులంక నాలుగు లైన్ల జాతీయ రహదారికి కిలోమీటర్నర దూరంలో పచ్చని పంట పొలాల మధ్యన ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండే ఈ పుష్కర ఘాట్ లో స్నానాలు చేయడం కొత్త అనుభూతినిస్తుంది.చెముడులంక ఏటిగట్టు వద్ద కూడా ఇటీవల ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రూ.30 లక్షలు మంజూరు చేయించి తారు రోడ్డు నిర్మించారు. అలాగే రానున్న పుష్కర సమయానికి ఆ గ్రామంలోని మరింత అభివృద్ధి పనులు చేయడానికి కూడా ఎమ్మెల్యే బండారు కృత నిశ్చయంతో ఉన్నారు. దేశ విదేశాలలో వ్యాపార ఉద్యోగాలు చేసుకునే వారంతా గోదావరి పుష్కరాల సమయానికి సొంత గ్రామాలకు తరలి వస్తారు. వారందరితో ఎంతో సందడిగా పన్నెండేళ్ళ పుష్కరాల పండుగ జరగనుంది.

## కాశీవిశ్వేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తుమ్మల రామస్వామి బాబు





పెద్దాపురం సెప్టెంబర్ 6 న్యూస్ (మీ వార్త ప్రతినిధి) పెద్దాపురం పట్టణంలోని శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామివారి దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక జలాభిషేక మహోత్సవ కార్యక్రమంలో కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో కొలువై ఉన్న శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ విశ్వేశ్వరస్వామి, శ్రీ బాలాత్రిపురసుందరీ సమేత శ్రీ చంద్రశేఖరస్వామి, శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామివార్లకు నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాల్లో ఆయన భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. వేదపండితులు వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు, జలాభిషేక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం వేదపండితులు తుమ్మల రామస్వామి బాబు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో పెద్దాపురం నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబానికి శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జట్లా యంగాధర్, ధర్మకర్తలు విజ్జపురెడ్డి రాంబాబు, బెందులూరి స్వామి, పెద్దాపురం టౌన్ అధ్యక్షులు పాలమారాశెట్టి సత్తిబాబు, గౌరవ అధ్యక్షులు కఠారి శ్రీనివాస్, సకూరు కనకరావు (సక్కు), పృద్వి సురేంద్ర, త్రిపాగిరి చంద్రముఖి, పసుపులేటి ఫణి తదితరులు పాల్గొన్నారు.ఆలయ నిర్వాహకులు, వేదపండితులు, జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. జలాభిషేక మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.

## కృత్తివెన్ను మండలం పోలీస్ అధికారి పుట్టినరోజు వేడుకలు



**కృత్తివెన్ను సెప్టెంబర్ 6(మీ వార్త ప్రతినిధి)** ఈ రోజు కృత్తివెన్ను మండలం కృత్తివెన్ను మండలం పోలీసు అధికారి ఎ .పైడి బాబు జన్మదిన వేడుకలు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య ఆధ్వర్యంలో కూటమి నాయకులు అభిమానులు మరియు గ్రామస్తులు మధ్య ఘనంగా జరిగాయి. ముందుగా ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి పైడి బాబు కి శు భాకాంక్షలు తెలియచేసి స్వీట్లు పంచారు నాయకులు మాట్లాడుతూ ఆయన ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలి అని మంచి ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుణ్ణి ప్రార్దిస్తూ అలానే ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ మరింత ఉన్నత స్థానంలో ఉండాలని ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు ఈ వేడుకలో కూటమి నాయకులు పిన్నెంటి రత్తయ్య,కూనసాని శ్రీనివాసరావు,దాసరి ఆదినారాయణ,పెదసింగుహనుమంతరావు,భస్వాని భరణి,బొర్రా రాముడు,బొర్రా మురళి,పాలపర్తి ప్రకాష్,కొప్పర్తి ఓంకార్,బొర్రా గాంధీ,పాల్గొన్నారు.

# పెంటపాడు మానవతా ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం

**28 మందికి మానవతా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ప్రధానం**





**పెంటపాడు సెప్టెంబర్ 6 (మీ వార్త ప్రతినిధి)** కాలగర్భంలో ఎన్నో కనుమరుగైపోయాయని ఎన్నటికీ మారని చరిత్ర ఏదైనా ఉందంటే అది గురువు మాత్రమేనని మానవతా పర్యావరణ పరిరక్షణ కమిటీ జిల్లా చైర్మన్ తాడేపల్లి మోహన్ రావు అన్నారు. పెంటపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో తాడేపల్లి మోహనరావు ఆధ్వర్యంలో,మానవతా మండల శాఖ అధ్యక్షుడు రాంబరికెల రాజ్ కుమార్ అధ్యక్షతన గురుపూజోత్సవ దినోత్సవం ను శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి మానవతా శాంతి ప్రార్ధనతో సభను ప్రారంభించారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన 28 మంది ఉపాధ్యాయులకు మానవతా సంస్థ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందించడంతోపాటు ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథి జిల్లా మానవతా అధ్యక్షులు వాసుబోయిన చంద్రయ్య మాట్లాడుతూ మానవతా చేస్తున్న సేవలు అభినందనీయమని, పేద విద్యార్థులకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకే కాకుండా చనిపోయిన వ్యక్తుల పార్థివదేహాలకు కూడా సేవలందిస్తున్న ఘనత మానవతాకు మాత్రమే దక్కుతుందని ప్రశంసించారు. జిల్లా నాయకులు తాడేపల్లి మోహనరావు మాట్లాడుతూ మానవత సంస్థ 13 జిల్లాలలో 80 వేల మంది సభ్యులతో అనేక సేవలు అందిస్తుందని, ముఖ్యంగా విద్యావ్యాప్తికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి,ఫీజులు అందించే ఏకైక సంస్థ మానవతా అని కొనియాడారు. పెంటపాడు మండలంలో దాదాపు 15 గా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది 28 మంది ఉపాధ్యాయులను భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేర్న సన్మానించిన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. నైతిక విలువలు పతనమవుతున్న తరుణంలో దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని హితవు పలికారు. గురువు లేనిదే జ్ఞానం లేదని, ఆ జ్ఞానంతోనే నేటి ప్రపంచం ఎన్నో అద్భుతాలను సృష్టిస్తుందని ఆయన తెలిపారు. టిబిఆర్ విద్యాసంస్థల చైర్మన్ తన బుద్ధి భోగేశ్వర రావు, తెలుగు లెక్చరర్ సుంకర గోపాల్, టిడిపి నాయకులు కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, పాతూరి రాంప్రసాద్ చౌదరి, కే లక్ష్మణరెడ్డి, టి శారద గురువులు సమాజ హితానికి చేస్తున్న సేవలను గుర్తు చేశారు. మండల స్థాయిలో విద్యావ్యాప్తికై విశిష్ట సేవలు అందిస్తున్న టీ భోగేశ్వర రావు, రిటైర్డ్ జియాలజీ లెక్చరర్ రామారావు దంపతులు, ఎం.ఎల్.ఎస్.ఎన్ రెడ్డి, వాసిబోయిన చంద్రయ్య, మండల విద్యాశాఖ అధికారులు ఎం శ్రీనివాస్,టీవీ రామకృష్ణ, ఉత్తమ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను మానవతా వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మానవతా చైర్మన్ తారాడిపాల్, మీసాల సత్యనారాయణ, ఏలూరి వీరాస్వామి, విప్పర్తి వినాయకుడు, నల్లమిల్లి ప్రభాకర్ రెడ్డి, కట్టుబోయిన నాగేశ్వరరావు, కాకర్ల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# బండారులంకలో ఘనంగా కృష్ణాష్టమివేడుకలు,చిన్నారుల ఉట్టి సంబరాలు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊటుకూరిసుబ్రహ్మణ్యేశ్వర స్వామి**



**అమలాపురం (మీ వార్త ప్రతినిధి )** సెప్టెంబర్ 06 పాత బండారులంక బిళ్ల వారి వీధిలో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి అలివేలుమంగా సమేత వెంకటేశ్వర స్వామి వారి మందిర ప్రాంగణంలో శ్రీనివాస బాలమిత్ర సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుడి వేషధారణ పోటీలు, ఉట్టి కొట్టే కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా సాగాయి. కృష్ణుడి వేషధారణలో అలరించిన చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులను అందజేశారు...

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి బాల్య లీలలను స్మరించుకుంటూ ఇలాంటి వేడుకలను నిర్వహించడం ద్వారా చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఉట్టి కొట్టడం వంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆనందాన్ని నింపడంతో పాటు భక్తి భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. మన పండుగలను భావితరాలకు పరిచయం చేయడంలో బాలమిత్ర సంఘం కృషి అభినందనీయమని కొనియాడారు.. ఈ వేడుకల్లో ఎంపీటీసీ హిమ భారతి, బాలమిత్ర సంఘ ప్రతినిధులు చింతపట్ల బాబు, బల్ల సత్తిరాజు, బిళ్ల విశ్వేశ్వరరావు, అంకం పెదరాజు మరియు స్థానిక భక్తులు, చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి మరిన్ని నిధులు

**మంత్రి అనం రాం నారాయణ రెడ్డి**



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 6 (మీ వార్తా ప్రతినిధి ):** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు 8కోట్ల 75 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శంకుస్థాపన చేశారు . ఈ కార్యక్రమం లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనం మాట్లాడుతూ శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఆలయ ప్రాంగణాన్ని మరింత ఆధ్యాత్మికంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు రూ.8 కోట్ల 75 లక్షలతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తునం. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని

ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వాములు చేసినందుకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తో పాటు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నియోజకవర్గంలోని అత్యంత ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రాల్లో శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఒకటి. ఈ దేవస్థానం అభివృద్ధికి రూ.8 కోట్ల 75 లక్షలు మంజూరు చేసి, నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం నియోజకవర్గ ప్రజలకు, భక్తులకు ఎంతో ఆనందాన్ని కలిగించే విషయం. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తాం. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు నియోజకవర్గంలో దేవాదాయ శాఖ ద్వారా దేవాలయాలక అభివృద్ధికి మరియు సంక్షేమ కార్యక్రమాలను 13కోట్ల 45 లక్షల రూపాయలు కేటాయించామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, టిడిపి నాయకులు ఆనం రంగ మయూర్ రెడ్డి, గిరి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, మలినేని వెంకయ్య నాయుడు, నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయకుమార్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ అల్లాబాక్షు, మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, బిజెపి జిల్లా అధ్యక్షులు శీపా రెడ్డి వంశీధర్ రెడ్డి, బిజెపి నాయకులు ఈశ్వరయ్య, జనసేన నాయకులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, కాకు మురళి రెడ్డి, అలియా, శ్రీ వేదగిరి



లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జీలు, ఎంపిటీసీలు, మాజీ సర్పంచులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం తోనే ప్రజలకు సంక్షేమం అభివృద్ధి.

**టిడిపి మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి..**



**జీలుగుమిల్లి, (మీ వార్త ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం తోనే ప్రజలకు సంక్షేమం అభివృద్ధి భవిష్యత్తుకు భరోసా ఉంటుందని టిడిపి మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి అన్నారు. ఆదివారం అంకన్న గూడెంలోకూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు . రెండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమం పై నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని వివరించడానికి వెళితే ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పొందిన వారు ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనేత లోకేష్ ప్రజల కోసం కొత్త కొత్త పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం ఎంతో బాగుందని ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎంతగానో ఆదరిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సోయం శేఖర్. ఏఎంసి డైరెక్టర్ గద్దె సుబ్రమణ్యం. బోల గాని అఖిల్. ఉండవల్లి కిరణ్. సుంకవల్లి రాజేష్ చౌదరి. బి వంశీ. కూటమి నాయకులు పాల్గొన్నారు. .

# మత్తు ఇంజెక్షన్లు విక్రయిస్తున్న మెడికల్ ఏజెన్సీ నిర్వాహకుడి అరెస్ట్



**జంగారెడ్డిగూడెం, ఆగస్టు 6: (మీ వార్త ప్రతినిధి)** లైసెన్స్ ముసుగులో 20,000 మత్తు ఇంజెక్షన్లు కొనుగోలు చేసి, ప్రిస్క్రిప్షన్ లేకుండా అధిక ధరలకు అక్రమ విక్రయాలు చేస్తున్న మెడికల్ షాప్ యజమాని నీ పోలీసులు ఆదుపులోకి తీసుకున్నారు. డాంగే నగర్‌లోని వర్క్‌షాప్‌లో దాచిన 7,550 ఇంజెక్షన్లు అతని వద్ద నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసారు. మత్తు మదర్థాలి , అక్రమ ఔషధాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

# విశ్వభారతి హైస్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**పెడన సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి ప్రతినిధి)** ఉపాధ్యాయదినోత్వ వేడుకలు ప్రతి విద్యార్ధి ఉన్నత స్థాయి కి ఎదగటంలో ఉపాధ్యాయిని పాత్ర చాలా ముఖ్యమైనదని,విద్యార్దులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయులు ఎంతో బాధ్యత వహిస్తారని పెడన ఎస్ ఐ జి సత్యనారాయణ పేర్కొన్నారు.స్తానిక విశ్వభారతి హై స్కూల్ లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో పాల్గొని డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.10 వ తరగతి నూరు ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులు షేక్ సుభాని,ఎస్.రాంబాబు, బి.శ్రీకాంత్, జి . బేబీ, సి హెచ్ గీతాంజలి లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ.గౌరీ ప్రసాద్,డాన్స్ మాస్టర్ మధు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో పాలపొంగళ్ళు మొక్కుబడులు

**గుడివాడ సెప్టెంబర్ 6 (మీ వార్త ప్రతినిధి)** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ది:06.09.2026 ఆదివారం సంధర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 20,000 పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. ఈరోజు శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం శానిటేషన్ ఏర్పాట్లు మరియు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన చైర్మన్ శ్రీ ఈడే వెంకట విష్ణు మోహనరావు గారు కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ వడ్లముడి రవీంద్ర బాబు గారు, శ్రీమతి తూము రాజ్యలక్ష్మీగారు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎా.× గారు మరియు వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారు. అదేవిధంగా శ్రీ అమ్మవారి దేవస్థానమునకు చిత్తూరు జిల్లా జడ్జి శ్రీమతి అరుణ సారిక గారు విచ్చేసినారు వారికి ప్రత్యేక పూజలు చేసి శేష వస్త్రం, చిత్రపటం మరియు ప్రసాదములు అందజేసియునారు. అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఒక ప్రకటనలో తెలియజేసినారని తమ దినపత్రిక నందు వార్తగా ప్రచురించవలసినదిగా తెలియజేయడమైనది.



# హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్‌ను నిలదీస్తాం !

**కమిషన్ల కాంగ్రెస్ ను నిలదీసేందుకు కదం తొక్కిన మహిళలు,రైతులు.**

**6 గ్యారెంటీలు,13 డిక్లరేషన్లు,420 హామీలు తక్షణమే నెరవేర్చాలి.**

**సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హెచ్చరిక .**



**తల్లాడ మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ 6**, అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు,13 డిక్లరేషన్లు,420 హామీలను తక్షణమే అమలు చేయాలని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో నీలి నగరాలు చూపుతూ అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా కాలయాపన చేయడం సరికాదని ఆయన మండిపడ్డారు. తల్లాడ మండలం అన్నారు గూడెం గ్రామంలో రైతులు మహిళలతో కలిసి ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ సాగునీరు అందక పంటలు ఎండిపోతుంటే, మూగజీవాలకు తాగడానికి నీళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాలువల ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలకే పరిమితం కాకుండా, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటాలు సాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన రెడ్డి,ఆ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,బాలపేట మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు, జోనల్ సభ్యులు, అంజనాపురం ఉప సర్పంచ్ కేతినేని చలపతిరావు, గోపాలపేట ఉప సర్పంచ్ శనక్కాయల సత్య నారాయణ, వెంగన్న పేట ఉప సర్పంచ్ బోడ శ్రీను,బిల్లుపాడు ఉప సర్పంచ్ తూము కృష్ణార్జున రావు, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ తల్లాడ టౌన్ అధ్యక్షులు జివిఆర్, మేడ శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ దగ్గుల రాజశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, ఆ పార్టీ మండల యువజన నాయకులు వేమా శ్రీనివాసరావు, నాయకులు ఇస్నపల్లి శ్రీను, సత్యనారాయణ, సత్తెనపల్లి వేలాద్రి, ముచ్చుంతల నరసింహారావు, స్టాలిన్,నాగు,గొడ్ల సీతారాములు,గొడ్ల యేసురత్నం, ఇస్నపల్లి దిలీప్, సునీల్ కుమార్, మహిళలు,యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెంటపాడు లో బిజెపి మండల సమావేశం



**పెంటపాడు సెప్టెంబర్ 6 (మీ వార్త ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ నెలవారికి సమావేశాలలో భాగంగా ఆదివారం కొత్తపల్లి శేషు నివాసం సమీపంలో గల బిజెపి కార్యాలయం వద్ద గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి నాగ సత్యనారాయణ (శేషు),జిల్లా ఓబీసీ యువమోర్చా ప్రధాన కార్యదర్శి జామి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఇమ్మంది శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం బిజెపి మండల కార్యవర్గ సమావేశం జరిగింది.ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు ప్రసాద్ హాజరయ్యారు. ఈతకోట తాతాజీ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం పురోగతి చెందుతుందని, దాని కొరకే మన పోరాటం అన్నారు. 2047 నాటికి పూర్తిస్థాయిలో భారతదేశాన్ని అభివృద్ధి చేసి పేదరికం ను రూపుమాపడమే వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోడీ పనిచేస్తున్నానన్నారు. బూత్ కమిటీలు, శక్తి కేంద్రాల ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంతో ప్రధాని మోడీ జాతి జాగృతికి సందేశాన్ని ఇస్తున్నారని తెలిపారు. అభ్యర్థుల ప్రవర్తనను బట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిక జరుగుతుందన్నారు. దత్తు ప్రసాద్ మాట్లాడుతూ గతంలో కంటే నేడు పెంటపాడు మండలంలో బిజెపి బలపడిందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ ఏ పిలుపు ఇచ్చిన నేడు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడంలో కొత్తపల్లి శేషు, జామి ప్రవీణ్ కృషి అభినందనీయమన్నారు. పార్టీ బలపడాలంటే కార్యకర్తల నుంచే మొదలవుతుందని తెలిపారు. చిత్తశుద్ధితో పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యక్తి స్వప్రయోజనం మాని బిజెపి కార్యకర్త విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆరాధ్య అంజి, రాష్ట్ర మిలిటరీ విభాగం నాయకులు తనబుద్ధి భోగేశ్వరరావు, బిజెపి సీనియర్ నాయకులు కొండేపాటి వెంకటేశ్వరరావు,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే నరసింహమూర్తి,ఎస్సీ మోర్చా జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు మద్దాల స్వర్ణ కుమారి,మహిళా మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ముప్పిడి రత్నకుమారి,దారపురెడ్డి శ్రీనివాసులు, వీరాబత్తుల దానయ్య, చుక్కా ప్రసాద్, పిన్నింటి రామకృష్ణ, కిలాడ చంద్రకళ,మాదాసు దుర్గ,మేడపాటి ఉదయ్ రెడ్డి, మేడపాటి రామకృష్ణారెడ్డి, కొవ్వూరి కృష్ణా రెడ్డి, నరాలశెట్టి సత్యనారాయణ,వీరాబత్తుల పెదకాపు,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కులపై వివిధ జేపీసీల వైఖరి సబబు కాదు.

**డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్.**

**అనంతగిరి,సెప్టెంబర్ 6 ( మీ వార్త )** ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై ప్రకటించిన అసంపూర్ణ నిర్ణయాలను చూసి, "మనం గొప్ప విజయం సాధించాం" అంటూ వివిధ జేఏసీల నాయకత్వం సంబరాలు చేసుకోవడంపై డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉద్యోగుల హక్కుల విషయంలో జేఏసీ నాయకత్వం తక్షణమే ఆత్మపరిశీలన చేసుకోవాలని డీటీఎఫ్ ఎ.ఎస్.ఆర్ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది.ప్రభుత్వం ఏది ప్రకటించినా స్వాగతించడం మాత్రమే నాయకత్వ లక్షణం కాదని,అరాకొర ప్రయోజనాలకే పొంగిపోవడం ఉద్యోగ లోకానికి నష్టం కలిగిస్తుందని డీటీఎఫ్ స్పష్టం చేసింది.ఈ సందర్భంగా జేఏసీల వైఖరిని ప్రశ్నిస్తూ పలు కీలక అంశాలను లేవనెత్తింది:డీఏ బకాయిలపై లీనత: ఉద్యోగులకు రావాల్సిన ఐదు డీఏ బకాయిల్లో కేవలం రెండు డీఏలను మాత్రమే చెల్లిస్తామని ప్రభుత్వం చెబితే,దానిని పూర్తి విజయంగా ఎలా ప్రచారం చేస్తారని ప్రశ్నించింది.





## సరెండర్ లీవుల వాయిదా:

2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవ్ బకాయిలను వచ్చే సంక్రాంతికి చెల్లిస్తామనడం అంటే..ఇప్పటికే నాలుగేళ్లు ఆలస్యమైన మొత్తాన్ని మరింత కాలం వాయిదా వేయడమేనని మండిపడింది.

**ఐఆర్ లేని పీఆర్సీ:**

ఐఆర్ప్రకటించకుండా,రెండున్నర సంవత్సరాల సుదీర్ఘ కాలపరిమితితో 12వ పీఆర్సీ ఏర్పాటు చేయడం ఉద్యోగులకు తక్షణ ఉపశమనం కలిగించకపోగా,వారిని మరింత నిరీక్షణలోకి నెట్టడమేనని ఆందోళన వ్యక్తం చేసింది.

**సీపీఎస్-జీపీఎస్ ఊసేది?:**

గతంలో మెరుగైన విధానాన్ని అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం,ప్రస్తుత ప్రకటనల్లో సీపీఎస్ , జీపీఎస్ ఊసే ఎత్తకపోవడంపై జేఏసీలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీసింది

**సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్యం:**

సచివాలయ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సాచివేత వైఖరిపై జేఏసీలు గట్టిగా ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యాయని విమర్శించింది.

**రాజీలేని పోరాటమే ముఖ్యం:**

ప్రభుత్వంతో చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించడాన్ని తాము ఆహ్వానిస్తున్నామని,తాము కూడా జేఏసీలు, ఐక్యవేదికల్లో భాగస్వాములమేనని డీటీఎఫ్ స్పష్టం చేసింది. అయితే,చర్చల అనంతరం నాయకులు తిరిగి వచ్చి "మేము సాధించాం" అని సంబరాలు చేసుకోవడం కంటే.."ఇవి సాధించాం,ఇవి ఇంకా సాధించాల్సి ఉంది,వీటికి ఈ గడువు తీసుకున్నాం,నిర్దేశిత గడువులో అమలు చేయకపోతే తదుపరి కార్యాచరణ ఇది" అని ఉద్యోగులకు ధైర్యంగా,స్పష్టంగా ప్రకటించగలగాలని హితవు పలికింది.ఉద్యోగుల హక్కులకు "సగం పరిష్కారం" సరిపోదని, పూర్తి న్యాయం జరిగే వరకు,అన్ని హక్కులు సాధించే వరకు ఐక్యంగా రాజీలేని పోరాటాన్ని

# జవారుపేట ఫత్తులబాద వంతెన యాదవుల వీధిలో ఘనంగా గంగానమ్మ సంబరాలు



**మచిలీపట్నం సెప్టెంబర్ 6(మీ వార్త ప్రతినిధి)** ఈ సందర్భంగా ఖాజా గడ్డంరాజు మాట్లాడుతూ శ్రావణమాసంలో గ్రామ దేవత అయినగంగానమ్మకు చలినైవే ధ్యాన్ని సమర్పించి అనంతరం భక్తులు తమకు తోచిన విధంగా మొక్కులు తీర్చుకుంటారని అనాదిగా వస్తున్న ఆచారాన్ని ఐకమత్యంగా కొనసాగిస్తూ శ్రావణమాసం ముగింపు సందర్భంగా ఈరోజు అమ్మవారికి పూజలు నిర్వహించి భక్తులు తమకు తోచిన విధంగా మొక్కుబడులు సమర్పించారని తెలిపారు .ఈరోజు గంగానమ్మ సంబరాల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ స్టేట్ మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ ఖాజా జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షులు గడ్డంరాజు గంగానమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలకు చీరలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో చిట్టి బోయిన జగన్నాథం, బోయిన కనకచింతయ్య, బట్రాజు వీరాస్వామి, తోట నాంచారయ్య,గడ్డంకిషోర్, గడ్డంస్వామి,గడ్డంశంకర్, బట్రాజు శేఖర్,తోకలమల్లి గౌరిపర్తిరఘు,గంగులశ్రీనివాస్,బట్రాజు ప్రసన్న,బట్రాజు రమణ, సయ్యద్ సమీ, గడ్డంరవి యాదవ యూత్ వింగ్ మహిళా యాదవ్ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# అన్నప్రాసన వేడుక కు హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్



**తల్లాడ. మీ వార్త ప్రతినిధి** సెప్టెంబర్, 6 ఈరోజు అనగా 6/9/2026 న ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన నవీన్ చంద్ ఽ సాయి విజయ దంపతుల కుమారుడు ఆద్వైత్ రామ్ అన్నప్రాసన్న వేడుకలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు నాగేశ్వరరావు తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీరాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారితోపాటు రాయల నాగేశ్వరరావు,కొమ్మినేని ప్రభాకర్ రావు,మరెల లక్ష్మణరావు, గుత్త వెంకటేశ్వరరావు, దిరిశాల నర్సరావు, జక్కంపూడి కిషోర్, సామినేని రామప్పారావు పాల్గొని బాలుడిని ఆశీర్వధించారు.అలాగే కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముఖ్య కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రాధా వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఘనంగా ఊరేగింపు



**టీ.నర్సాపురం, సెప్టెంబర్ 6 ( మీ వార్త విలేఖరి ):** గ్రామంలో రాధా వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామివారి విగ్రహాలను ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా ఊరేగింపు సాగింది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకగా, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తుల నామస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తి ఉన్న చోటే భగవంతుని సన్నిధి.. గ్రామమంతా ఒక్కటై నిర్వహించిన ఈ మహోత్సవం ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది" అని నిర్వాహకులు పేర్కొన్నారు. అనంతరం గీతా మందిరం ప్రాంగణంలో సంతోష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో పాలపొంగళ్ళు మొక్కుబడులు



**గుడివాడ సెప్టెంబర్ 6 (మీ వార్త ప్రతినిధి)** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ది:06.09.2026 ఆదివారం సంధర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 20,000 పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. ఈరోజు శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం శానిటేషన్ ఏర్పాట్లు మరియు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన చైర్మన్ శ్రీ ఈడే వెంకట విష్ణు మోహనరావు గారు కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ వడ్లమూడి రవీంద్ర బాబు గారు, శ్రీమతి తూము రాజ్యలక్ష్మీగారు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ూ.× గారు మరియు వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారు. అదేవిధంగా శ్రీ అమ్మవారి దేవస్థానమునకు చిత్తూరు జిల్లా జడ్జి శ్రీమతి అరుణ సారిక గారు విచ్చేసినారు వారికి ప్రత్యేక పూజలు చేసి శేష వస్త్రం, చిత్రపటం మరియు ప్రసాదములు అందజేసియునారు. అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఒక ప్రకటనలో తెలియజేసినారని తమ దినపత్రిక నందు వార్తగా ప్రచురించవలసినదిగా తెలియజేయడమైనది.

# బండారులంకలో ఘనంగా కృష్ణాష్టమివేడుకలు,చిన్నారుల ఉట్టి సంబరాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊటుకూరిసుబ్రహ్మణ్యేశ్వర స్వామి

**అమలాపురం (మీ వార్త ప్రతినిధి )** సెప్టెంబర్ 06 పాత బండారులంక బిళ్ల వారి వీధిలో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి అలివేలుమంగా సమేత వెంకటేశ్వర స్వామి వారి మందిర ప్రాంగణంలో శ్రీనివాస బాలమిత్ర సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుడి వేషధారణ పోటీలు, ఉట్టి కొట్టే కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా సాగాయి. కృష్ణుడి వేషధారణలో అలరించిన చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులను అందజేశారు... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి బాల్య లీలలను స్మరించుకుంటూ ఇలాంటి వేడుకలను నిర్వహించడం ద్వారా చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఉట్టి కొట్టడం వంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆనందాన్ని నింపడంతో పాటు భక్తి భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. మన పండుగలను భావితరాలకు పరిచయం చేయడంలో బాలమిత్ర సంఘం కృషి అభినందనీయమని కొనియాడారు.. ఈ వేడుకల్లో ఎంపీటీసీ హిమ భారతి, బాలమిత్ర సంఘ ప్రతినిధులు చింతపట్ల బాబు, బల్ల



సత్తిరాజు, బిళ్ల విశ్వేశ్వరరావు, అంకం పెదరాజు మరియు స్థానిక భక్తులు, చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి మరిన్ని నిధులు

మంత్రి అనం రాం నారాయణ రెడ్డి

**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 6 (మీ వార్తా ప్రతినిధి ):** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు 8కోట్ల 75 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శంకుస్థాపన చేశారు . ఈ కార్యక్రమం లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనం మాట్లాడుతూ
శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఆలయ ప్రాంగణాన్ని మరింత ఆధ్యాత్మికంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు రూ.8 కోట్ల 75 లక్షలతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.
రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తునం. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని
ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వాములు చేసినందుకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తో పాటు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లకు ప్రత్యేక



ధన్యవాదాలు తెలిపారు.నియోజకవర్గంలోని అత్యంత ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రాల్లో శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఒకటి. ఈ దేవస్థానం అభివృద్ధికి రూ.8 కోట్ల 75 లక్షలు మంజూరు చేసి, నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం నియోజకవర్గ ప్రజలకు, భక్తులకు ఎంతో ఆనందాన్ని కలిగించే విషయం. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తాం. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు నియోజకవర్గంలో దేవాదాయ శాఖ ద్వారా దేవాలయాలక అభివృద్ధికి మరియు సంక్షేమ కార్యక్రమాలను 13కోట్ల 45 లక్షల రూపాయలు కేటాయించామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, టిడిపి నాయకులు ఆనం రంగ మయూర్



రెడ్డి, గిరి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, మలినేని వెంకయ్య నాయుడు, నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయకుమార్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ అల్లాబాక్షు, మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, బిజెపి జిల్లా అధ్యక్షులు శీపా రెడ్డి వంశీధర్ రెడ్డి, బిజెపి నాయకులు ఈశ్వరయ్య, జనసేన నాయకులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, కాకు మురళి రెడ్డి, అలియా, శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్‌ను నిలదీస్తాం !

కమిషన్ల కాంగ్రెస్ ను నిలదీసేందుకు కదం తొక్కిన మహిళలు,రైతులు.

6 గ్యారెంటీలు,13 డిక్లరేషన్లు,420 హామీలు తక్షణమే నెరవేర్చాలి.

సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హెచ్చరిక .

**తల్లాడ మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ 6,** అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు,13 డిక్లరేషన్లు,420 హామీలను తక్షణమే అమలు చేయాలని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో నీలి నగరాలు చూపుతూ అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా కాలయాపన చేయడం సరికాదని ఆయన మండిపడ్డారు. తల్లాడ మండలం అన్నారు గూడెం గ్రామంలో రైతులు మహిళలతో కలిసి ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ సాగునీరు అందక పంటలు ఎండిపోతుంటే, మూగజీవాలకు తాగడానికి నీళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాలువల ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి



ఎండిపోతున్న పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలకే పరిమితం కాకుండా, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటాలు సాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన రెడ్డి,ఆ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,బాలపేట మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు, జోనల్ సభ్యులు, అంజనాపురం ఉప సర్పంచ్ కేతినేని చలపతిరావు, గోపాలపేట ఉప సర్పంచ్ శనక్కాయల సత్య నారాయణ,



వెంగన్న పేట ఉప సర్పంచ్ బోడ శ్రీను,బిల్లుపాడు ఉప సర్పంచ్ తూము కృష్ణార్జున రావు, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ తల్లాడ టౌన్ అధ్యక్షులు జివిఆర్, మేడ శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ దగ్గుల రాజశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, ఆ పార్టీ మండల యువజన నాయకులు వేమా శ్రీనివాసరావు, నాయకులు ఇస్నపల్లి శ్రీను, సత్యనారాయణ, సత్తెనపల్లి వేలాద్రి, ముచ్చుంతల నరసింహారావు, స్టాలిన్,నాగు,గొడ్ల సీతారాములు,గొడ్ల యేసురత్నం, ఇస్నపల్లి దిలీప్, సునీల్ కుమార్, మహిళలు,యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాధా వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఘనంగా ఊరేగింపు

**టీ.నర్సాపురం, సెప్టెంబర్ 6 ( మీ వార్త విలేఖరి ):** గ్రామంలో రాధా వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామివారి విగ్రహాలను ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా ఊరేగింపు సాగింది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకగా, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తుల నామస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తి ఉన్న చోటే భగవంతుని సన్నిధి.. గ్రామమంతా ఒక్కటై నిర్వహించిన ఈ మహోత్సవం ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది" అని నిర్వాహకులు పేర్కొన్నారు. అనంతరం గీతా మందిరం ప్రాంగణంలో సంతోష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



## జవారుపేట ఫత్తులబాద వంతెన యాదవుల వీధిలో ఘనంగా గంగానమ్మ సంబరాలు



**మచిలీపట్నం సెప్టెంబర్ 6(మీ వార్త ప్రతినిధి)** ఈ సందర్భంగా ఖాజా గడ్డంరాజు మాట్లాడుతూ శ్రావణమాసంలో గ్రామ దేవత అయినగంగానమ్మకు చలినైవేద్యాన్ని సమర్పించి అనంతరం భక్తులు తమకు తోచిన విధంగా మొక్కులు తీర్చుకుంటారని అనాదిగా వస్తున్న ఆచారాన్ని ఐకమత్యంగా కొనసాగిస్తూ శ్రావణమాసం ముగింపు సందర్భంగా ఈరోజు అమ్మవారికి పూజలు నిర్వహించి భక్తులు తమకు తోచిన విధంగా మొక్కుబడులు సమర్పించారని తెలిపారు .ఈరోజు గంగానమ్మ సంబరాల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ స్టేట్ మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ ఖాజా జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షులు గడ్డంరాజు గంగానమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలకు చీరలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో చిట్టి బోయిన జగన్నాథం, బోయిన కనకచింతయ్య, బట్రాజు వీరాస్వామి, తోట నాంచారయ్య,గడ్డంకిషోర్, గడ్డంస్వామి,గడ్డంశంకర్, బట్రాజు శేఖర్,తోకలమల్లి గొరిపర్తిరఘు,గంగులశ్రీనివాస్,బట్రాజు ప్రసన్న,బట్రాజు రమణ, సయ్యద్ సమీ, గడ్డంరవి యాదవ యూత్ వింగ్ మహిళా యాదవ్ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన వేడుక కు హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్

**తల్లాడ. మీ వార్త ప్రతినిధి** సెప్టెంబర్, 6 ఈరోజు అనగా 6/9/2026 న ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన నవీన్ చంద్ ఽ సాయి విజయ దంపతుల కుమారుడు ఆద్విత్ రామ్ అన్నప్రాసన్న వేడుకలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు నాగేశ్వరరావు తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీరాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారితోపాటు రాయల నాగేశ్వరరావు,కొమ్మినేని ప్రభాకర్ రావు,మరెల లక్ష్మణరావు, గుత్త వెంకటేశ్వరరావు, దిరిశాల నర్సరావు, జక్కంపూడి కిషోర్, సామినేని రామప్పారావు పాల్గొని బాలుడిని ఆశీర్వధించారు.అలాగే కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముఖ్య కార్యకర్తలు, పాల్గొన్నారు.



## పెంటపాడు లో బిజెపి మండల సమావేశం



**పెంటపాడు సెప్టెంబర్ 6 (మీ వార్త ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ నెలవారికి సమావేశాలలో భాగంగా ఆదివారం కొత్తపల్లి శేషు నివాసం సమీపంలో గల బిజెపి కార్యాలయం వద్ద గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి నాగ సత్యనారాయణ (శేషు),జిల్లా ఓబీసీ యువమోర్చా ప్రధాన కార్యదర్శి జామి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఇమ్మంది శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం బిజెపి మండల కార్యవర్గ సమావేశం జరిగింది.ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు ప్రసాద్ హాజరయ్యారు. ఈతకోట తాతాజీ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం పురోగతి చెందుతుందని, దాని కొరకే మన పోరాటం అన్నారు. 2047 నాటికి పూర్తిస్థాయిలో భారతదేశాన్ని అభివృద్ధి చేసి పేదరికం ను రూపుమాపడమే వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోడీ పనిచేస్తున్నానన్నారు. బూత్ కమిటీలు, శక్తి కేంద్రాల ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంతో ప్రధాని మోడీ జాతి జాగృతికి సందేశాన్ని ఇస్తున్నారని తెలిపారు. అభ్యర్థుల ప్రవర్తనను బట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిక జరుగుతుందన్నారు. దత్తు ప్రసాద్ మాట్లాడుతూ గతంలో కంటే నేడు పెంటపాడు మండలంలో బిజెపి బలపడిందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ ఏ పిలుపు ఇచ్చిన నేడు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడంలో కొత్తపల్లి శేషు, జామి ప్రవీణ్ కృషి అభినందనీయమన్నారు. పార్టీ బలపడాలంటే కార్యకర్తల నుంచే మొదలవుతుందని తెలిపారు. చిత్తశుద్ధితో పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యక్తి స్వప్రయోజనం మాని బిజెపి కార్యకర్త విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆరాధ్య అంజి, రాష్ట్ర మిలిటరీ విభాగం నాయకులు తనబుద్ది భోగేశ్వరరావు, బిజెపి సీనియర్ నాయకులు కొండేపాటి వెంకటేశ్వరరావు,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే నరసింహమూర్తి,ఎస్సీ మోర్చా జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు మద్దాల స్వర్ణ కుమారి,మహిళా మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ముప్పిడి రత్నకుమారి,దారపురెడ్డి శ్రీనివాసులు, వీరాబత్తుల దానయ్య, చుక్కా ప్రసాద్, పిన్నింటి రామకృష్ణ, కిలాడ చంద్రకళ,మాదాసు దుర్గ,మేడపాటి ఉదయ్ రెడ్డి, మేడపాటి రామకృష్ణారెడ్డి, కొవ్వూరి కృష్ణా రెడ్డి, నరాలశెట్టి సత్యనారాయణ,వీరాబత్తుల పెదకాపు,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కులపై వివిధ జేఏసీల వైఖరి సబబు కాదు.

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్.



**అనంతగిరి,సెప్టెంబర్ 6 ( మీ వార్త )** ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై ప్రకటించిన అసంపూర్ణ నిర్ణయాలను చూసి, "మనం గొప్ప విజయం సాధించాం" అంటూ వివిధ జేఏసీల నాయకత్వం సంబరాలు చేసుకోవడంపై డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉద్యోగుల హక్కుల విషయంలో జేఏసీ నాయకత్వం తక్షణమే ఆత్మపరిశీలన చేసుకోవాలని డీటీఎఫ్ ఎ.ఎస్.ఆర్ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది.ప్రభుత్వం ఏది ప్రకటించినా స్వాగతించడం మాత్రమే నాయకత్వ లక్షణం కాదని,అరాకొర ప్రయోజనాలకే పొంగిపోవడం ఉద్యోగ లోకానికి నష్టం కలిగిస్తుందని డీటీఎఫ్ స్పష్టం చేసింది.ఈ సందర్భంగా జేఏసీల వైఖరిని ప్రశ్నిస్తూ పలు కీలక అంశాలను లేవనెత్తింది:డీఏ బకాయిలపై లీనత: ఉద్యోగులకు రావాల్సిన ఐదు డీఏ బకాయిల్లో కేవలం రెండు డీఏలను మాత్రమే చెల్లిస్తామని ప్రభుత్వం చెబితే,దానిని పూర్తి విజయంగా ఎలా ప్రచారం చేస్తారని ప్రశ్నించింది.

**సరెండర్ లీవుల వాయిదా:**
2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవ్ బకాయిలను వచ్చే సంక్రాంతికి చెల్లిస్తామనడం అంటే..ఇప్పటికే నాలుగేళ్లు ఆలస్యమైన మొత్తాన్ని మరింత కాలం వాయిదా వేయడమేనని మండిపడింది.

**ఐఆర్ లేని పీఆర్సీ:**
ఐఆర్ప్రకటించకుండా,రెండున్నర సంవత్సరాల సుదీర్ఘ కాలపరిమితితో 12వ పీఆర్సీ ఏర్పాటు చేయడం ఉద్యోగులకు తక్షణ ఉపశమనం కలిగించకపోగా,వారిని మరింత నిరీక్షణలోకి నెట్టడమేనని ఆందోళన వ్యక్తం చేసింది.

**సీపీఎస్-జీపీఎస్ ఊసేది?:**
గతంలో మెరుగైన విధానాన్ని అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం,ప్రస్తుత ప్రకటనల్లో సీపీఎస్ , జీపీఎస్ ఊసే ఎత్తకపోవడంపై జేఏసీలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీసింది

**సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్యం:**
సచివాలయ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సాచివేత వైఖరిపై జేఏసీలు గట్టిగా ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యాయని విమర్శించింది.

**రాజీలేని పోరాటమే ముఖ్యం:**
ప్రభుత్వంతో చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించడాన్ని తాము ఆహ్వానిస్తున్నామని,తాము కూడా జేఏసీలు, ఐక్యవేదికల్లో భాగస్వాములమేనని డీటీఎఫ్ స్పష్టం చేసింది. అయితే,చర్చల అనంతరం నాయకులు తిరిగి వచ్చి "మేము సాధించాం" అని సంబరాలు చేసుకోవడం కంటే.."ఇవి సాధించాం,ఇవి ఇంకా సాధించాల్సి ఉంది,వీటికి ఈ గడువు తీసుకున్నాం,నిర్దేశిత గడువులో అమలు చేయకపోతే తదుపరి కార్యాచరణ ఇది" అని ఉద్యోగులకు ధైర్యంగా,స్పష్టంగా ప్రకటించగలగాలని హితవు పలికింది.ఉద్యోగుల హక్కులకు "సగం పరిష్కారం" సరిపోదని, పూర్తి న్యాయం జరిగే వరకు,అన్ని హక్కులు సాధించే వరకు ఐక్యంగా రాజీలేని పోరాటాన్ని కొనసాగించాలని డీటీఎఫ్ పిలుపునిచ్చింది.

# ఒక త్యాగం చరిత్రలో నిలిచిపోతుంది...

ఆరుగొలను చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 6 (మే వార్త ప్రతినిధి)** ఒక త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని అలాంటి త్యాగానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ లో పాల్గొనడం తన అదృష్టమని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ వేడుకలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేటి సమాజం అభివృద్ధి చెందిందని అలాంటి త్యాగమూర్తులను స్మరించుకోవడం మన ధర్మం అన్నారు.చాకలి ఐలమ్మను ముందుగా గుర్తుచేసి స్మరించుకున్న వ్యక్తి జనసేనాని పవన్ కళ్యాణ్ అని ఆయన చెప్పినప్పుడే ఆమె జీవిత చరిత్రను చదవడం ప్రారంభించానన్నారు.ఈ సందర్భంగా ఆయన రజక సంఘానికి రూ 10 వేలు విరాళం అందించారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈతకోట తాతాజీ, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేష్, జనసేన మండలాధ్యక్షుడు అడపా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోరజక సంఘ గ్రామ అధ్యక్షులు పంగిడి ఏడుకొండలు, ఉపాధ్యక్షుడు పంగిడి శివ సుబ్రహ్మణ్యం, నాయకులు కోలమూరి శ్రీనివాసు, అత్తిలి పోసుబాబు, పంగిడి పోసయ్య, ఆట్రగడ వెంకటేశు , ఆవిడ ఏడుకొండలు, ఆట్రగడ నరేష్, పంగిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొండిబలో పోలింగ్ కేంద్రం పరిశీలన.

మద్యం వద్దు -- క్రీడలే ముద్దు
ఎస్ఐ శంకర్రావు

**అనంతగిరి,సెప్టెంబర్ 6 ( మీ వార్త )** శాంతిభద్రతల పరిరక్షణతో పాటు గ్రామీణ యువత భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీసు శాఖ ముందుకు సాగుతోందని అనంతగిరి ఎస్సై శంకర్ రావు తెలిపారు.అనంతగిరి మండల పరిధిలోని కొండిబ గ్రామంలో ఆదివారం అనంతగిరి పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కే.శంకర్రావు,కానిస్టేబుల్ సూర్యలతో కలసి పర్యటించారు.గ్రామంలోని పోలింగ్ బూత్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి,అక్కడ అందుబాటులో ఉన్న మౌలిక వసతులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక ఉపాధ్యాయుడు గణపతికి పోలింగ్ కేంద్రం నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. అనంతరం గ్రామంలోని పెద్ద మనుషులు, యువతతో ఎస్ఐ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ --- యువత చెడు వ్యసనాలకు, ముఖ్యంగా మద్యపానానికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.మద్యం మహమ్మారి వల్ల కుటుంబాలు నాశనమవుతాయని, గ్రామంలో మద్యపాన నిషేధానికి ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు.?సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు క్రీడలు,చదువు మాత్రమే సరైన మార్గాలని ఎస్ఐ శంకర్రావు స్పష్టం చేశారు.యువత తమ శారీరక,మానసిక దారాఢ్యాన్ని పెంపొందించుకోవడానికి క్రీడల వైపు మొగ్గు చూపాలని,క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఆకాంక్షించారు.?రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా చూసేందుకు గ్రామస్తులు,యువకులు సంపూర్ణ సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో గ్రామ పెద్దల పాత్ర కీలకమని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు మధుసూదన్,కొండప్ప,పోతురాజు,సుబ్బారావు,సోమరాజు , త్రినాథ్,మూర్తి,గోవింద్,చిన్నరావు,శ్యామ్,కార్తీక్, అప్పలరాజులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# సచివాలయాల్లో 'పిజిఆర్ఎస్'

సద్వినియోగం చేసుకోండి
పంచాయతీ కార్యదర్శి దేవా.



**అనంతగిరి,సెప్టెంబర్ 6 ( మీ వార్త )** జిల్లా కలెక్టర్ టీ.నిశాంతి ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కార వేది క 'పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం' (పిజిఆర్ఎస్) కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు అనంతగిరి పంచాయతీ కార్యదర్శి దేవా,ఎంపీపీ టీ మిత్రుల ఆదివారం తెలిపారు.కాశిపట్నం, కొత్తూరు,చిలకలగడ్డ, కొండిబ,అనంతగిరి,బీంపోలు,టోకూరు పంచాయతీల్లో ఇప్పటికే ఈ కార్యక్రమం పూర్తయిందని,మిగిలిన గ్రామాల్లో ప్రతి సోమవారం ఆయా గ్రామ సచివాలయ కార్యాలయాల్లో నిర్వహిస్తామని పేర్కొన్నారు.సచివాలయాల వారీగా షెడ్యూల్

- సెప్టెంబర్ 7: బొర్రా.
- సెప్టెంబర్ 21: గుమ్మ.
- సెప్టెంబర్ 28: గుమ్మకోట.
- అక్టోబర్ 17: జీనబాడు.
- అక్టోబర్ 21: కివర్ల.
- అక్టోబర్ 26: లంగుపర్తిఈ సభల్లో గ్రామాల్లోని

తాగునీరు,రహదారులు,వీధిదీపాలు వంటి సమస్యలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించవచ్చని,వాటిని అధికారులు యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తారని కార్యదర్శి తెలిపారు.ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరచిన పాయకరావుపేట మహిళా కానిస్టేబుల్ విజయ ,,

ఆరు స్వర్ణ పతకాలు సాధించి రికార్డు సృష్టించిన కానిస్టేబుల్ విజయ,,





**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,**సెప్టెంబర్ 6 : అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వంటరి విజయ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీల్లో అసాధారణ ప్రతిభ కనబరిచి ఏకంగా ఆరు స్వర్ణ పతకాలు సాధించి పోలీస్ శాఖకు, అనకాపల్లి జిల్లాకు, పాయకరావుపేట పోలీస్ స్టేషన్‌కు గర్వకారణంగా నిలిచారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో 2026 సెప్టెంబర్ 1 నుంచి 4 వరకూ నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీల్లో విజయ వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో ప్రత్యర్థులను అధిగమిస్తూ ఏకంగా ఆరు విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించి ఆరు స్వర్ణ పతకాలను తన ఖాతాలో వేసుకున్నారు.
5000 మీటర్ల పరుగుల పోటీల్లో ప్రథమ స్థానం, 1500 మీటర్ల పరుగుల పోటీల్లో ప్రథమ స్థానం, 800 మీటర్ల పరుగుల పోటీల్లో ప్రథమ స్థానం, 4 ఐ 400 మీటర్ల రిలేలో ప్రథమ స్థానం, కబడ్డీలో ప్రథమ స్థానం, కోకో పోటీల్లో ప్రథమ స్థానం సాధించి ఆరు బంగారు పతకాలు సాధించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, జి మాడుగుల మండలం, వనల్బ గ్రామానికి చెందిన విజయ పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో గత ఏడాది కాలం నుంచి మహిళా కానిస్టేబులుగా విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తూనే, మరోవైపు క్రీడల్లోనూ అగ్రస్థానాన్ని సాధించడం విజయ క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. పరుగు పందెం వంటి వ్యక్తిగత విభాగాలతో పాటు కబడ్డీ, కోకో, రిలే వంటి జట్టు విభాగాల్లోనూ ప్రథమ స్థానాలు సాధించడం విజయ బహుముఖ క్రీడా ప్రతిభకు అద్దం పడుతోంది. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరచి, పోలీసు శాఖకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిన విజయను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, పాయకరావుపేట పోలీస్ స్టేషన్ సిఐ ఎం వినోద్ బాబు, ఎస్ఐలు జె పురుషోత్తం, మహమ్మద్ ఆలీ, ఎస్ సన్యాసిరావు, ఎఎస్ఐలు జె గోవిందరావు, తాతయ్యలు, డి నాయుడు బాబు, సిహెచ్ లచ్చన్న దొర, కిరణ్, స్టేషన్ సిబ్బంది అభినందించారు.

# రిజర్వేషన్ శాతం పెంచాలి.

ఏపీ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు..అలమండ..



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 6 (మీ వార్త ప్రతినిధి)** ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 15 శాతం నుండి 22% పెంచాలని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు అలమండ వెంకట నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వారు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో దేశంలో ఎస్సీల జనాభా భారీగా పెరిగిన నేపథ్యంలో రిజర్వేషన్ పెంచాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు కల్లూరి చెంగయ్య నేతృత్వంలో అన్ని జిల్లాల్లో నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే జాతీయ అధ్యక్షుడు ఢిల్లీ స్థాయిలో ఉద్యమాన్ని చేపట్టేందుకు శ్రీకారం చుట్టారని అన్నారు. రిజర్వేషన్ అమలు చేసినప్పుడు అప్పటి జనాభా 75 లక్షల కాగా ప్రస్తుత జనాభా 15 కోట్లకు పెరిగిందని అయినా ఎస్సీ రిజర్వేషన్ శాతం లో మార్పు లేదని అన్నారు. రాష్ట్రంలో ఐదు శాతం జనాభా కలిగిన ఓ బీసీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నప్పుడు అధిక జనాభా కలిగిన ఎస్సీలకు రిజర్వేషన్ విషయంలో ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అంటరానితనం, కుల వివక్షత ఇంకా కొనసాగుతున్నదని అన్నారు. పత్రిక ప్రకటన మాల మహానాడు జాతీయ కార్యవర్గ సభ్యులు గెడ్డం అచ్చిబాబు, మాల మహానాడు జిల్లా కార్యదర్శి సుంకర ప్రియ బాబు, తాడేపల్లిగూడెం నియోజకవర్గ అధ్యక్షులు దండే కన్నబాబు, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లంపల్లి సుభాకర్ తదితరులు ఉన్నారు.

# ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ ఉరితాళ్లు మెడలకు బిగించుకొని అంబేద్కర్ కోలనీ పేదలు నిరసన ,,







**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,**సెప్టెంబరు 6 : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉన్న అంబేద్కర్ కోలనీ పేదలు తమకు ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ ఆదివారం తహసీల్దారు కార్యాలయం ఎదుట తమ మెడలకు ఉరితాళ్లు బిగించుకొని తమకు చావే శరణ్యం అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం తహసీల్దారు కార్యాలయానికి సెలవు అయినప్పటికీ వంటా వార్పు కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎం సత్యనారాయణ మాట్లాడుతూ... గత 40 సంవత్సరాల నుంచి అక్కడున్న డొంకలు అడవిని మురుగు కాలువలను శుభ్రం చేసుకుని జీవనం సాగిస్తున్న దళిత కుటుంబాలు తలదాచుకోవడానికి గూడు లేక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదుట నివాసం ఉంటున్న దళితులకు పట్టాలు మంజూరు చేయాలని, దళితరాలునని చెప్పుకునే రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వెంటనే స్పందించి దళితులందరికీ పట్టాలు మంజూరు చేయాలని ఆర్డీవో, ఎమ్మార్వోలకు ఆర్డర్ వేయాలని, 21 రోజులుగా వంట వార్పు కార్యక్రమాన్ని కొనసాగించుకుంటూ వస్తున్నప్పటికీ అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో స్పందించి పేదలు ఎక్కడైతే నివాసం ఉంటున్నారో నివాసం ఉన్నచోటే వాళ్లకు పట్టాలు మంజూరు చేసి మంచినీరు కరెంటు సదుపాయం కల్పించాలని డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వానికి దళితులంటే ఇంత చులకనా ఓట్లకు వచ్చినప్పుడు దళితులు ఓట్లు కావాలి తప్ప దళితులు సమస్యలు మాత్రం ఏనాటికి పరిష్కారం కాలేదు ఈరోజుకి దళితుల మీద వివక్ష త కొనసాగుతూనే ఉంది స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలైనా సరే ఇల్లు ఇవ్వండి ,పట్టా ఇవ్వండి రేషన్ కార్డు ఇవ్వండి పెన్షన్ ఇవ్వండి అని అడుక్కునే పరిస్థితి ఇంకా కొనసాగుతుంది .ఈ పరిస్థితుల్ని ఈనాటితో పూర్తిగా తొలగిపోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లలిత, శిరీష, అప్పారావు, చిన్నారి, అప్పయమ్మ, కళావతి, జోష్, అభి తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112

# నేతన్న సేవ రాలేదని చేనేత కార్మికుని మన స్థాపం తో మృతి

**గూడూరు సెప్టెంబర్ 6 (మీ వార్త ప్రతినిధి)** నేతన్న సేవ పథకం అందలేదని మనస్థాపనతో మరణం,కప్పలదొడ్డి గ్రామంలో ఈరోజు చేనేత కార్మికులు పేరిశెట్టి పటేల్ అనే పిలవబడే వ్యక్తి తుది శ్వాస విడవటం జరిగింది.
దానికి ఇక్కడ మరియు వారి కుటుంబంలో చెప్పే వివరణ ఏమిటంటే గత 50 సంవత్సరాలుగా చేనేత కార్మికుడిగా ఉండి నేతన్న సేవ అందకపోవటం వల్ల మనస్థాపన ఆయనకున్న ఆర్థిక పరిస్థితి వలన మరణించడం జరిగిందని తెలుస్తుంది. మరో మరణం జరక్కుండా ఈ ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని చేనేత కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.
అలాగే మరణించిన వారికి ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వారా అందాలని కోరుకుంటున్నాం

# శ్రీ కొండలమ్మ అమ్మవారికి అధిక సంఖ్యలో పాలపొంగళ్ళు సమర్పణ





**గుడివాడ సెప్టెంబర్ 6 (మీ వార్త ప్రతినిధి)** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ది:06.09.2026 ఆదివారం సందర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 20,000 పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. ఈరోజు శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం శానిటేషన్ ఏర్పాట్లు మరియు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన చైర్మన్ శ్రీ ఈడే వెంకట విష్ణు మోహనరావు గారు కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ వడ్లమూడి రవీంద్ర బాబు గారు, శ్రీమతి తూము రాజ్యలక్ష్మీగారు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ూ.× గారు మరియు వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారు. అదేవిధంగా శ్రీ అమ్మవారి దేవస్థానమునకు చిత్తూరు జిల్లా జడ్జి శ్రీమతి అరుణ సారిక గారు విచ్చేసినారు వారికి ప్రత్యేక పూజలు చేసి శేష వస్త్రం, చిత్రపటం మరియు ప్రసాదములు అందజేసియునారు. అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఒక ప్రకటనలో తెలియజేసినారని తమ దినపత్రిక నందు వార్తగా ప్రచురించవలసినదిగా తెలియజేయడమైనది.

# అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి రాజా రాజేశ్వరి తాయారు అమ్మవారికి సారే

కృష్ణా జిల్లా యువజన విభాగ అధ్యక్షులు మునగాల నాగ భాస్కరరావు



**పెడన సెప్టెంబర్ 6 (మీ వార్త ప్రతినిధి)** అఖిలభారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు జీవీ నాగేశ్వరావు గారి సాధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు సప్ప మణికంఠ ఆధ్వర్యంలో అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి రాజా రాజేశ్వరి తాయారు అమ్మవారికి కృష్ణాజిల్లా తరుపున సారే అందించిన కృష్ణా జిల్లా యువజన విభాగ అధ్యక్షులు మునగాల నాగ భాస్కరరావు వారి తల్లితండ్రులు ప్రసాద్ బేబీ సరోజినీ గార్ల ద్వారా సారె అందించడం జరిగింది మునగాల నాగ భాస్కరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం వల్ల కృష్ణాజిల్లాలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయి ఈ విధంగా కొనసాగాలని కోరుకుంటూ పెడన నియోజకవర్గం కూడా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్న కాగిత కృష్ణ ప్రసాద్ గారి నాయకత్వం నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి వారికి కృష్ణా జిల్లా పద్మశాలి సంఘం తరఫున యువజన విభాగం తరఫున పెడన నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చెంది కాగిత కృష్ణ ప్రసాద్ గారికి అనేక విధాలుగా ఆ లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు అందించాలని కోరుకుంటున్నాను అని కృష్ణా జిల్లా పద్మశాలి సంఘం యువజన విభాగ అధ్యక్షులు మునగాలనాగ భాస్కరరావు మాట్లాడారు.

# మావుళ్ళమ్మ జాతర మహోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు





**భీమవరం ; సెప్టెంబర్ 6 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** భీమవరం రెస్ట్ హౌస్ రోడ్డులోని రామాలయం వద్ద శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి 67వ జాతర మహోత్సవాలను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. వాడవాడలా శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి జాతరలను సంప్రదాయ బద్ధంగా నిర్వహించడం శుభ పరిణామమన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అంజిబాబును సత్కరించి సాంప్రదాయ బద్ధంగా అమ్మవారి జాతరను కమిటీ సభ్యులు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు కొంద్రు శ్రీనివాస్, జిల్లా యాదవ సంఘం గౌరవాధ్యక్షులు గొలగని సత్యనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కందుల భానుప్రసాద్, గండమాని శివరామ్, కొర్ర రంగ, అయితం నరసింహ మూర్తి, బర్ల శివ, దువ్వి అప్పన్న, గొలగని చంద్రరావు, దువ్వి శివ, కే సింహాచలం, అల్లబోయిన నాగబాబు, జి సత్యనారాయణ, బర్ల మావుళ్ళు, కిలారి ప్రసాద్, గొలగని రమేష్, కే శ్రీను, జి సత్యనారాయణ, అల్లబోయిన లక్ష్మణ్, జి త్రినాథ్, పి పెద్దిరాజు, పి చక్రవర్తి, దేవర నరసింహ మూర్తి, దాసరి సత్యనారాయణ జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్ దరఖాస్తులు

శ్రీనివాస్ వీణం



**పెడన సెప్టెంబర్ 6(మీ వార్త ప్రతినిధి)** కూటమి ప్రభుత్వ అధినాయకుల ఔదార్యంతో బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి ,పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాలనాధక్షతలో ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్ ల కొరకు సచివాలయ అధికారుల పర్యవేక్షణలో రేపటి నుండి అప్లికేషన్ లు పెట్టుకుని తగు ధ్రువీకరణ పత్రాలు అందించి అర్హులకు కొత్త పింఛన్లు మంజూరు కొరకు వారం రోజుల పండుగ రేపటి 07/09/26 నుండి ప్రారంభం 16/09/26 వరకు కొనసాగుతుందని తెలుపుటకు సంతోషిస్తున్నాము .ఇది మంచి ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అని గర్విస్తూ జయహో మోదీ గారు జయహో చంద్ర బాబు గారు జయహో పవనన్నా లోకేషన్న భాలశౌరన్నా , కృష్ణన్న ,జయహో కూటమి నాయక జయహో శ్రీనివాస్ వీణం

# 13 ఏళ్లుగా అసంపూర్తిగా 'సేంద్రియ ఎరువుల కేంద్రం'.

రైతుల ఆగ్రహం!





**అనంతగిరి,సెప్టెంబర్ 6 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం వాలసి పంచాయతీ పరిధిలోని నిమ్మలపాడులో నిర్మించిన సేంద్రియ ఎరువు తయారీ కేంద్రం 13 ఏళ్లుగా అసంపూర్తిగానే మిగిలిపోయింది.గత 2014లో రూ.5.60 లక్షల ఉపాధి హామీ నిధులతో అప్పటి సర్పంచ్ కేరంగి ధర్మ ఆధ్వర్యంలో ఈ షెడ్డు నిర్మాణం ప్రారంభించారు.కానీ నేటికీ పనులు పూర్తి కాకపోవడంతో ప్రజాధనం వృధాగా మారిందని రైతులు ఆరోపిస్తున్నారు.స్థానికంగా లభించే ఆవు పేడ, వ్యర్థాలతో 40-60 రోజుల్లో నాణ్యమైన సేంద్రియ ఎరువును తక్కువ ధరకే రైతులకు అందించాలనే లక్ష్యం అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారిపోయింది.ప్రభుత్వం లక్షలాది రూపాయల అభివృద్ధి నిధులు కేటాయిస్తున్నా, వాటిని వాడకుండా పంచాయతీ ఖాతాల్లోనే ఉంచుతున్నారని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ సెక్రెటరీ,ప్రత్యేక అధికారి స్పందించి,అర్ధాంతరంగా ఆగిపోయిన ఈ కేంద్రాన్ని వెంటనే పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని గ్రామ రైతాంగం డిమాండ్ చేస్తోంది.

# గురు పూజోత్సవం సందర్భంగా ఎంఇఒలను ఘనంగా సత్కరించిన ప్రైవేటు పాఠశాలల యజమానులు ,,





**పాయకరావుపేట, తుని,,మీ వార్తా ప్రతినిధి,,**సెప్టెంబర్ 5 : తుని పట్టణంలోని మండల విద్యా శాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తునిలోని ప్రైవేటు పాఠశాలల యజమానులు ఎంఇఒ 1 గీతాదేవి, ఎంఇఒ 2 రామకృష్ణలను ఘనంగా సత్కరించారు. శాలువాలు కప్పి సన్మానించారు. పూల బోకేలు, మెమెంటోలు అందజేసి అభినందించారు. ఇరువురికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒలు గీతా దేవి, రామకృష్ణ మాట్లాడుతూ... గురు పూజోత్సవం సందర్భంగా తమను ఘనంగా సత్కరించి, అభినందించిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మేడిశెట్టికి టిడిపి యువజన నాయకులు పెందుర్తి అభిరామ్ పదివేలు ఆర్థిక సహాయం



**కోరుకొండ సెప్టెంబర్ 6 (మీ వార్త ప్రతినిధి)**
తూర్పుగోదావరి జిల్లా
కోరుకొండ మండలంలోని పశ్చిమ గోనగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి సూరిబాబు గత కొన్నాళ్లుగా అనారోగ్యంతోబాధపడుతున్న విషయం తెలిసి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టూర్ ప్రోగ్రాం కన్వీనర్ రాజానగరం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ తనయుడు తెలుగుదేశం పార్టీ యువజననాయకులు పెందుర్తి అభిరామ్"పెందుర్తి సేవ సమితి" ద్వారా ఆదివారం మేడిశెట్టి సూరిబాబును పరామర్శించి, కుటుంబ సభ్యులతో ఆయన ఆరోగ్యంపై ప్రస్తావించారు. అనంతరం మేడిశెట్టికి పెందుర్తి అభిరామ్ 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి, తామంతా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొయ్యా సామ్యూల్, మేడిశెట్టి శ్రీను, బత్తిన సూరిబాబు, పిల్లి కోటి, మట్టాడి హరి, మేడిశెట్టి శ్యాంబాబు, వనుం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగొలను ప్రజల దాహార్తిని తీరుస్తా

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 6 (మీ వార్త ప్రతినిధి)** గత ప్రభుత్వంలో నిర్మించిన ఆరుగొలను ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం మధ్యలో నిలిచిపోవడంతో ప్రజలు మంచినీటికి ఇబ్బంది పడుతున్నారన్నారని, అక్కడి ప్రజల తీర్చేందుకు నిధులు అందిస్తానని ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు.తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను కోట్లమ్మ ఆలయ సమీపంలో నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన ఓవర్ హెడ్ ట్యాంకు వద్దకు గ్రామానికి చెందిన కూటమి నాయకులు ఎమ్మెల్యేను తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ట్యాంకు పరిస్థితిని పరిశీలించారు. ట్యాంకు నిర్మాణం పూర్తికి మరో రూ.40 లక్షలు ఖర్చవుతుందని ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఏయే పనులు చేయాలో ఆరా తీయగా పైపులైన్, సంపు, ఫిల్టర్లు కావాలని అధికారులు తెలిపారు.దీంతో గ్రామ కూటమి నాయకులు తమ వంతుగా రూ.10 లక్షలు సమకూరుస్తామని తెలపగా, మిగిలిన రూ.30 లక్షలు నిధులు తీసుకొచ్చి ట్యాంకు పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్,సొసైటీ అధ్యక్షులు ఉప్పులపాటి వీర వెంకట సత్యనారాయణ,నేత సంఘం అధ్యక్షుడు బాదం సత్తిబాబు, మాజీ సర్పంచ్ పీతల బుచ్చిబాబు,మాజీ ఉప సర్పంచ్ అడపా అప్పలరాజు,జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు అడపా వీరన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని పలు శుభకార్య వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు





**భీమవరం ; సెప్టెంబర్ 6 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** భీమవరం పట్టణంలో ఆదివారం జరిగిన పలు శు భకార్యాలయంలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ( అంజిబాబు) పాల్గొని వారిని ఆశీర్వదించారు. కోడవల్లి రోడ్డులోని కేఎస్ రాజు పంక్షన్ హాల్లో జరిగిన అల్లూరి ఉదయ భాస్కర రావు వారి మనువడి మొదటి పుట్టినరోజు వేడుకలోనూ, నిర్మాలదేవి ఫంక్షన్ హాల్లో జరిగిన సి పెరియ స్వామి (మేనేజర్ అశ్విని ఫిషరీస్) వారి కుమారుని రిసెప్షన్ వేడుకల్లోనూ, బలుసుమూడి బిసి కాలనీ, వాటర్ ట్యాంక్ దగ్గర వీరమల్లు నరసింహరావు వారి కుమారుని రిసెప్షన్ వేడుకల్లో, త్యాగరాజ భవనంలో జరిగిన వబిలిశెట్టి రామకృష్ణ వారి మనువరాలి బారసాల వేడుకల్లో, బ్యాంక్ కాలనీ కోప కళ్యాణ మండపంలో జరిగిన పెద్దింటి గురు చరణ్ వారి కుమార్తె ఓణీల వేడుకలో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని వారిని ఆశీర్వదించారు.

# భీమవరం ఓవర్ బ్రిడ్జికు డాక్టర్ యల్లప్రగడ నామకరణం చేయాలని ఎమ్మెల్యే అంజిబాబు కు వినతి

వినతిపత్రాన్ని అందించిన యల్లప్రగడ సుబ్బారావు జయమతోత్సవ కమిటీ సభ్యులు



**భీమవరం : సెప్టెంబర్ 6 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** భీమవరం ,వైద్య రంగంలో అద్భుతాల సృష్టికర్త యల్లాప్రగడ సుబ్బారావు అని, వైద్య రంగంలో ఆయన చేసిన సేవలు ఎనలేనివి అమూల్యమైనవని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఓవర్ బ్రిడ్జి (ఫ్లైవర్) కు వైద్య రంగ పితామహుడు డా యల్లప్రగడ సుబ్బారావు నామకరణం చేయాలని ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో యల్లప్రగడ సుబ్బారావు జయమతోత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అంజిబాబు కు వినతిపత్రాన్ని అందించారు. కమిటీ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ డా యల్లాప్రగడ పరిశోధనలు ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది ప్రాణాలను కాపాడాయని, క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకునే 'మెథోట్రెక్సేట్' అనే కీమోథెరపీ మందును ఆయనే కనుగొన్నారని, నేటికీ బ్లడ్ క్యాన్సర్ ఇతర క్యాన్సర్ల చికిత్సలో దీనిని వాడుతున్నారని అన్నారు. అటువంటి మహోన్నతి వ్యక్తి పేరును భీమవరం ఓవర్ బ్రిడ్జికు పెట్టాలని కోరుతున్నామని, భావితరాలకు మహోన్నత చరిత్ర తెలియజేస్తున్నట్లేనని అన్నారు. దీనిపై ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ మహోన్నత వ్యక్తుల చరిత్ర భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, భీమవరం ఓవర్ బ్రిడ్జికు డా యల్లప్రగడ నామకరణం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. కమిటి సభ్యులు అరసవల్లి సుబ్రమణ్యం, భట్టిప్రోలు శ్రీనివాసరావు, కలిగొట్ల గోపాలశర్మ, డా ఎస్ సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.